హైదరాబాద్ వార్త

# స్కూళ్లలో 'కండ్ల' కలకలం

**ఒకరికి వస్తే పాఠశాలల్లో అందరికీ సోకుతున్న వైనం**

**లక్షణాలు ఉన్నవారిని ఇంటికి పంపుతున్న యాజమాన్యాలు**

**అర్బన్ హెల్త్‌సెంటర్లు, బస్తీదవాఖానాల్లో ఐడ్రాప్స్ కొరత**



హైదరాబాద్, ఆగస్టు 5,ప్రభాతవార్త: భారీ వర్షాలతో ఓవైపు సీజనల్ వ్యాధులు డెంగీ, మలేరియా వంటి జ్వరాలు సోకుతుండగా తాజాగా కళ్ల కలత.. కలవరం రేపుతుంది. చిన్నాపెద్ద తేడా లేకుండా అందరికీ అంటుకుంటుంది. ఓవైపు ఇప్పటికే పెద్దలను ఇబ్బంది పెడుతుండగా తాజాగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలోని విద్యార్థుల్లో ఈలక్షణాలు భయపటపడుతున్నాయి. దీంతో స్కూల్ యాజమాన్యాలు ఆ విద్యార్థులు వారంరోజులపాటు సెలవుఇచ్చి ఇంటికి పంపుతున్నారు. అలాగే ఈలక్షణాలతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల బాటపట్టేవారి సంఖ్య సైతం పెరిగింది. దీంతో నగరంలోని బస్తీ దవాఖాన, అర్బన్ హెల్త్‌సెంటర్లలో ఐడ్రాప్స్ కొరత ఏర్పడింది. దీంతో ప్రైవేట్ మెడికల్ షాప్‌కు వెళ్ళి కొనాసల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది సాధారణ బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్‌ఫెక్షన్ వల్ల ఈవ్యాధి సోకుతుందని వైద్యులు పేర్కొన్నారు. జలుబు కారణమైన వైరస్‌తో కండ్ల కలత వస్తుందని వారు తెలుపుతున్నారు. వర్షాకాలం కావడంతో వాతావరణ పరిస్థితుల కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకి కలత వస్తుందని, గాలిలో ఎక్కువగా ఉండే తేమ బ్యాక్టీరియా కారణమవుతుందుని, ఇది కళ్లను ప్రభావితం చేస్తుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఇది పాఠశాల చిన్నారుల్లో ఎక్కువగా ఉంటుంది. చాలా ఇళ్లలో ఇద్దరు ముగ్గురు బాధితులు ఉన్నారు. పెద్ద, చిన్న తేడా లేదు అందరూ దీని భారినపడుతుంన్నారు. బాధితులు కొందరు ప్రభుత్వ ఆసుపత్రులకు పరుగులు పెడుతుంటే, మరికొందరు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. అలాగే పలువురు ముందుజాగ్రత్తగా మెడికల్ షాపుల నుంచి డ్రాప్స్ తెచ్చుకుని వాడుతున్నారు ముఖ్యంగా వీటి లక్షణాలు ..కన్ను ఎర్రగా మారడటం. కంటి నుంచి నీరు కారటం, కంటి రెప్పలు వాపు, నిద్రించినప్పుడు కంటి రెప్పలు అంటుకుంటాయి. కంటి నుంచి పూసి రావడం,కంటి దురద, మంట వస్తుందిని వైద్యులు తెలుపుతున్నారు. ఈలక్షలణాలు ఉన్నప్పుడు యాంటీ బయోటిక్స్ "ఐ" డ్రాప్స్, లుబ్రికాటింగ్ "ఐ" వేసుకోవాలని సూచిస్తున్నారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..** మన పరిసరాల్లో (ఆఫీసులు, స్కూళ్లు, కళాశాలలు, ఆస్పత్రులు, ఇంటిలో)ఎవరైనా కండ్లకలక ఉండే వారికి దూరంగా ఉండాలి. వాళ్లు వాడిన వస్తువులు (టవల్స్ , సబ్బులు, ఇతర వస్తువులు ) తాకడం, వాడడటం చేయొద్దు. తప్పని పరిస్థితుల్లో తాకితే తరుచూ చేతులను నీటితో శుభ్రం చేసుకోవాలి. కళ్లకలక వస్తే తప్పనిసరిగా కల్లద్దాలు ఉపయోగించాలి. అయితే ఇది చాలా సాధరణ కంటి జబ్బు, అయినా దీనిని మొదట్లోనే నివారించుకోవాలి. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అయినా జాగ్రత్తలు పాటించాలి. కళ్లను మంచినీటితో శుభ్రం చేస్తే అరికట్టవచ్చు. పరిస్థితి తీవ్రతను బట్టి కంటివైద్యులను సంప్రదించాలి.

## ఆ ఆవు పాలపై పోలీసులకు ఫిర్యాదు

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: గంగి గోవు పాలు గరిటెడైనా చాలు.. నిజమేనండీ.. ఆ స్వచ్ఛమైన పాలను కూడా కల్తీ చేస్తే? గోమాత పాలను కూడా కల్తీ చేస్తూ విక్రయిస్తున్న ఘటన నగరంలో చోటు చేసుకుంది. ఇది కూడా ఓ మాజీ ఐఎఎస్ ఆఫీసర్‌కే అమ్మడం గమనార్హం. కల్తీ జరిగిన విషయం ఎలా జయటపడిందో తెలిస్తే మీరు నిర్ఘాంతపోతారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మాజీ ఐఎఎస్ అధికారి ఎస్‌కె సిన్హా జూబ్లీహిల్స్‌లో నివాసం ఉంటున్నారు. ఆయన కిడ్నీ మార్పిడి చేయించుకున్నారు. అవయవ మార్పిడి చేసుకున్న వారికి కాల్షియం అధికంగా ఉండే పాలు తాగాలని డాక్టర్లు చెబుతుంటారు. దీంతో ఆయన ఓ ఆవు యజమానిని సంప్రదించి రోజూ ఇంటికే పాల సరఫరా చేయించుకున్నారు. ఇటీవల ఆవు గర్భం దాల్చింది. దీంతో ఆయన ఇంటికి పాలు తీసుకొచ్చే యజమాని పాలు తేవడం మానేశాడు. చేసేదేమీ లేక సిన్హా 'మూలరస' మిల్క్ పేరుతో బాటిళ్లలో అమ్ముతున్న ఆవు పాలను ఆశ్రయించారు. లీటరుకు రూ.150 చెల్లించి మరీ పాలను కొనడం ప్రారంభించారు. కొన్నాళ్లకు ఆయన శరీరంలో మార్పులు రావడం గమనించారు. తన పాదాలపై దురద రావడాన్ని సాధారణమైందిగా భావించి నిర్లక్ష్యం చేశారు. రోజులు గడుస్తున్న కొద్దీ ఆయన ఆరోగ్యం క్షీణించసాగింది. రెండు పాదాల్లో చెడు ద్రవాలు పేరుకుపోవడం ప్రారంభించాయి. వెన్నునొప్పి స్టార్ట్ అయింది. కొనుగోలు చేసి తాగుతున్న పాల కారణంగా ఈ సైడ్ ఎఫెక్ట్ ఉండవచ్చని, పాల నాణ్యత లోపం కావచ్చనే అనుమానంతో పాల సరఫరా ఆపాలని ఆ యజమానిని ఆదేశించారు. అనంతరం ప్రమాదకర కెమికల్స్ పాలల్లో కలిపి కల్తీ చేశారనే అనుమానంతో జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పాలు కల్తీ, ప్రమాదకర రసాయనాలు పాలల్లో కలిపారా?లేనిది నిర్ధారించేందుకు స్థానిక ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆ పాలను స్వాధీనం చేసుకొని వైద్య పరీక్షలకు పంపించారు. ల్యాబ్ నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని జూబ్లీహిల్స్ పోలీసులు పేర్కొన్నారు.

# గ్రూప్2 పరీక్షలు వాయిదా వేయాలి

**టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం**



**ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం**

హైదరాబాద్, ఆగస్టు 5,ప్రభాతవార్త: తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టిఎస్‌ఎస్సీ గ్రూప్2 పరీక్షలు వాయిదా వేయాలని టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదం దరాం డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకుల పరీక్షలు, గ్రూప్2 ,జెఎో, పాలిటెక్నిక్ లెక్చరర్స్ పరీక్షల మధ్య తగినంత వ్యవధి లేకపోవడం పరీక్షలు ఒకేసారి వస్తున్నం దున అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఒకఅసమర్థ నాయకుడు సిఎం కుర్చీలో కూర్చోవడం వల్లే పేపర్ లీకేజీలు అవుతున్నాయని మండిపడ్డారు. ముఖ్యంగా పేపర్ లీకేజీలతో పలుపరీక్షల రద్దుతో అభ్యర్థులు మాన సికంగా ఒత్తిడికి లోనయ్యారన్నారు. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ అభ్యర్థుల డిమాండ్ న్యాయమైందని గ్రూప్2పరీక్షలు వెంటనే వాయిదా వేయాలన్నారు. లేకుంటే బిఎస్‌పి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ టిఎస్‌పిఎస్సీ సభ్యులు విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలిదశ ఉద్యమంలో మల్లిఖార్జున్ గౌడ్ పాత్ర ఎనలేనిది

**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ**



**మాజీ కేంద్ర మంత్రి మల్లిఖార్జున్ గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు**

గచ్చిబౌలి, ఆగస్టు 5 ప్రభాతవార్త : తెలంగాణ తొలిదశ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా దివంగత మల్లిఖార్జున్‌గౌడ్ పాత్ర ఎనలేనిదని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. మాజీ కేంద్రమంత్రి, దివంగత మల్లిఖార్జున్‌గౌడ్ 82వ జయంతిని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని సంధ్యా కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బండారు దత్తాత్రేయ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్‌గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలకు పైగా సాగిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సుదీర్ఘ ఉద్యమంలో మర్రి చెన్నారెడ్డి, వెంకటస్వామి, మధన్‌మోహన్ వంటి ప్రముఖ ఉద్యమ నాయకులతో సమానంగా మల్లిఖార్జున్ ఉద్యమంలో పాలుపంచుకున్నారన్నారు. తాను పార్లమెంటు సభ్యడిగా ఉన్న మెదక్ సీటుకు రాజీనామా చేసి తన సీటులో ఇంధిరాగాంధీని పోటీ చేయించి ప్రధానమంత్రిని చేసిన ఘతన మల్లిఖార్జున్‌గౌడ్‌దని అన్నారు. మాజీ ప్రధాన మంత్రి పివి.నర్సింహారావు కేబినెట్‌లో రైల్వే మంత్రిగా, పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రిగా తెలంగాణ సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారన్నారు. మల్లిఖార్జున్‌గౌడ్ అపర మేధావి అని, అన్ని విషయాలపై మంచి అవగాహన ఉండేదని, ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వ విధానాలతో చక్కటి వివరణలు ఇచ్చేవారని గుర్తు చేశారు. తాను రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో లింగంపల్లి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయమని కోరిన మొదటి నాయకుడు మల్లిఖార్జున్‌గౌడ్ అన్నారు. వెనుకబడిన వర్గాల నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి అని, ఆయన ఆదర్శంగా నేటి యువత బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మల్లిఖార్జున్‌గౌడ్ కుమారుడు మను మల్లిఖార్జున్ మాట్లాడుతూ మల్లిఖార్జున్‌గౌడ్ మహానాయకుడని, సిద్దాంతాలకు కట్టుబడి ఉన్న నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి డికె.అరుణ, పార్లమెంటు సభ్యుడు కె.కెశవరావు, మాజీ పార్లమెంటు సభ్యుడు వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, ఎం.బిక్షపతియాదవ్, డిసిసి మాజీ అధ్యక్షుడు ఒబైదుల్లా కొత్వాల్, మల్లిఖార్జున్‌గౌడ్ సతీమణి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్‌లో కరెంట్ బిల్లు కట్టే వారు సైబర్ నేరాగాళ్లతో జాగ్రత్త

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: బిల్లులు వెంటనే చెల్లించకుంటే విద్యుత్‌ను నిలిపివేస్తామని బెదిరించి ప్రజలను మోసం చేసే సైబర్ నేరగాళ్ల బారిన పడొద్దని తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబూషన్ కంపెనీ లిమిటెడ్ (టిఎస్‌ఎస్‌పిడిసిఎల్) ప్రజలను హెచ్చరించింది. సైబర్ నేరగాళ్లు కొత్తగా ఆన్‌లైన్‌లో కరెంటు బిల్లులు చెల్లించే వారిని టార్గెట్ చేసుకున్నారని..వారు మెసేజ్‌ల రూపంలో తాము విద్యుత్ ఆఫీస్ నుంచి అని పరిచయం చేసుకుంటూ మీరు కరెంటు బిల్లు కట్టలేదు..ఈ నంబర్‌కి వెంటనే బిల్లు పే చేయండి అంటూ ఓ గుర్తు తెలియని నంబర్‌ని పంపుతున్నారు. సైబర్ నేరగాళ్లు పంపిన నంబర్‌కి కి ఫోన్ చేస్తే వాళ్లు ఓ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోమని చెబుతారు. అడిగిన విధంగా వివరాలివ్వగానే ఇంటర్నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డు వివరాలను తస్కరిస్తారు. వివిధ పద్ధతుల ద్వారా బ్యాంక్ అకౌంట్లోని అమౌంట్ మొత్తం విత్‌డ్రా చేస్తారు. ఇలా సరికొత్త మోసాలకు సైబర్ నేరగాళ్లు తెరతీశారని అధికారులు చెబుతున్నారు. టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ బిల్లు చెల్లింపుల కోసం ఎలాంటి వెబ్‌సైట్ లింకులను విద్యుత్ శాఖ ఎప్పుడూ పంపదని.. అలాంటి వారిని నమ్మవద్దని సూచిస్తున్నారు. బ్యాంక్ డీటెయిల్స్, ఓటీపి తదితర వివరాలు ఎవరితో షేర్ చేసుకోవద్దని వెల్లడించారు. బాధితులెవరైనా మోసపోయామని గుర్తిస్తే వెంటనే 1930 నంబర్‌కి ఫోన్ చేసి కంప్లెంట్ చేయాలని పేర్కొన్నారు.

## నగర కేంద్ర గ్రంథాలయ ఉద్యోగి మృతి

చిక్కడపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త: అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి ఎం.అరవింద్(59) మృతి చెందారు. మెదడుకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్న ఆయన శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. గ్రంథాలయంలో టెక్నికల్ సెక్షన్‌లో గ్రేడ్-2గా ఉద్యోగంలో చేరి రిటైర్‌మెంట్‌కు ముందే విఆర్‌ఎస్ తీసుకున్నారు. అరవింద్ సతీమణి వేదకళ గ్రంథాలయం సంస్థ ఉద్యోగ సంఘాల నేతగా ఉంటూ, గ్రంథాలయంలో పనిచేసి రిటైర్ అయ్యారు. అరవింద్-వేదకళకు ఇద్దరు కుమార్తెలు ఉండగా చిన్న అమ్మాయి విదేశాల్లో చదువుకుంటోంది. విదేశాల నుంచి కుమార్తె రాగానే ఆదివారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. అరవింద్ పార్థివదేహాన్ని గ్రంథాలయం ఉద్యోగ సంఘం అధ్యక్షుడు అయోధ్య, బొల్లం మహేందర్, అనీల్, అవినాష్, ఉమ, ప్రతిభారెడ్డి తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు.

## మంచిరేవుల గ్రామంలో ఉద్రిక్తత

**దేవాదాయ శాఖ భూమిలో రోడ్డును అడ్డుకున్న అధికారులు**

**ప్రైవేటు వెంచర్‌కు మేలు చేసేలా రోడ్డు నిర్మాణమంటూ ఆరోపణలు**

నార్సింగి, ఆగస్టు 5 ప్రభాతవార్త : గండిపేట మండలం మంచిరేవుల గ్రామంలో శనివారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రియాల్టర్లకు మేలు జరిగేలా నార్సింగి మున్సిపల్ అధికారులు దేవాదాయ శాఖ భూమిలో అక్రమంగా రోడ్డు వేస్తున్నారని దేవాదాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. రోడ్డు వేయవద్దంటూ అడ్డుకున్న దేవాదాయ శాఖ అధికారులతో రియాల్టర్లు వాగ్వాదం చేశారు. దీంతో కొంత సమయం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో ప్రస్తుతానికి గొడవ సద్దుమణిగింది. గతంలో ఓ సారి ఇలాగే రోడ్డు వేసేందుకు పూనుకోగా అప్పట్లో దేవాదాయ శాఖ అధికారులు అడ్డుకున్నారు. మళ్లీ శుక్రవారం రోడ్డు వేసేందుకు అధికారులు యత్నించడంతో గొడవ తిరిగి ప్రారంభమైంది. ఈ స్థలం ముమ్మాటికి మంచిరేవులలోని వేణుగోపాల స్వామి దేవాలయంకు చెందినదని, దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలు, డాక్యుమెంట్లు మా వద్ద ఉన్నాయని ఈఓ నరేందర్ వివరించారు. మా విల్లాస్‌కు వెళ్లేందుకు రోడ్డు వేయిస్తుంటే దేవాదాయ శాఖ అధికారులు కావాలని వచ్చి గొడవ చేస్తున్నారని, మా కాలనీ ప్రతినిధుల వాహనాలకు రాళ్లు అడ్డు పెడుతున్నారని, జేసీబీతో రోడ్డును తవ్విస్తున్నారని విల్లాస్‌కు చెందిన ప్రతినిధులు ఆరోపించారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి రావడం లేదని, రాత్రి సమయంలో రోడ్డు పనులు చేయాల్సిన అవసరం ఏముందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## తుల్జాభవన్‌లో కొనసాగుతున్న 'కాణ్వశాఖ' ఘనపాఠ వేద పారాయణము



**తుల్జాభవన్‌లో శుక్ల యజుర్వేద 'కాణ్వశాఖ' అఖండ ఘనపాఠ వేద పారాయణము చేస్తున్న అనిరుధ్ కులకర్ణి**

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త : సద్గురు కృప ఘన పారాయణ సమితి ఆధ్వర్యంలో కాచిగూడలోని తుల్జా భవన్‌లో శుక్ల యజుర్వేద 'కాణ్వశాఖ' అఖండ ఘనపాఠ వేద పారాయణము కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రాలు, దేవాలయాల నుండి వేదపండితులు పాల్గొంటున్నారు. చిక్కడపల్లిలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వేదపారాయణము చేసే బ్రహ్మశ్రీ గిరీష్ కులకర్ణి కుమారుడు అనిరుధ్ కులకర్ణి ఈ మహత్తర దివ్య ఘన పాఠ పారాయణం కొనసాగిస్తున్నారు.ఈ పారాయణము ప్రతి రోజు ఉదయం 7.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతున్నది. ఈ ఘనపాఠ వేద పారాయణము ఈనెల 13వ తేదీ వరకు కొనసాగుతుంది.ఈ సందర్భంగా అదే రోజు వేద సత్కారం జరుగుతుందని బ్రహ్మశ్రీ గిరీష్ కులకర్ణి తెలిపారు.



**పోలీసుల అదుపులో విద్యార్థులు**

## స్కూల్ నుంచి తప్పిపోయి దొరికిన విద్యార్థులు

తార్నాక, ఆగస్టు 5 ప్రభాతవార్త: స్కూల్ నుంచి నలుగురు విద్యార్థులు తప్పిపోయి దొరికిన సంఘటన ఉస్మానియా యూనిర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై భార్గవి కథనం ప్రకారం. హబ్సిగూడ స్ట్రీట్ నెం.8 లో ఉన్న శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ కు చెందిన 6వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు స్కూల్ అయిపోయిన తరువాత వారు ఇంటికి వెళ్లలేదు. వారు బేకరీలు, షాపుల్లోకి వెళ్లి తిను బండారులు తింటు టైం పాస్ చేస్తున్నారు. అయితే స్కూల్ విడిచి పెట్టి గంటలు గడుస్తున్నా పిల్లలు ఇంటికి రాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళనకు గురైన స్కూల్‌కు స్కూల్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. తమ పిల్లలు ఎక్కడని నిలదీశారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు పిల్లల కోసం వెంటనే గాలించారు. ఉప్పల్‌లో నలుగురు విద్యార్థుల ఆచుకి తెలియడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు.

## ఆర్టీసీ ఎక్స్‌రోడ్‌లో రాహుల్‌గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

చిక్కడపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీకి అనుకూలంగా తీర్పును ఇవ్వడాన్ని ఆనందం వ్యక్తం చేస్తూ ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో సంబురాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అనీల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉన్న నమ్మకాన్ని నిజం చేస్తూ సుప్రీంకోర్టు తీర్పునివ్వడం హర్షణీయమని అన్నారు. బిజెపి పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా న్యాయం గెలిచిందని, దేశంలో బిజెపి పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజియాదవ్, వీడీ కృష్ణ, మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్, నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుర్రం శంకర్, ముషీరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగపాక వెంకట్, శీలం సత్యనారాయణ, మేడి సురేశ్, నగర కాంగ్రెస్ నేత అనీల్‌యాదవ్, రామ్‌నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు జోహార్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప జేయాలి

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపు**



**విద్యార్థులతో కరచాలనం చేస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి**

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలలో ఇనుమడింపజేయాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇప్పటికే మన దేశ కీర్తి ప్రతిష్టలను ప్రధాని నరేంద్రమోదీ ప్రపంచ దేశాలలో ఇనుమడింపజేశారని దేశానికి గొప్ప గుర్తింపు వచ్చిందని, అన్ని రంగాలలో రాణిస్తున్నదని ఆయన తెలిపారు. భారత్ సేవాశ్రమం ఆధ్వర్యంలో శనివారం అంబర్‌పేటలోని (సిపిఎల్) ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణి చేసిన సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. భారత్ సేవాశ్రమం వారు ప్రతి ఏడాది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేయడం చాలా మంచి కార్యక్రమమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారత్ సేవాశ్రమం అధ్యక్షుడు స్వామి ముకేశ్వర నంద, స్వామి వెంకటేశ్వరనంద, డిఇఓ రోహిణి, ఐఓ సామ్యూల్, లక్ష్మణ్‌సింగ్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రజణి, హైదరాబాద్ జిలా బిజెపి అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, నాయకులు బి.వెంకట్‌రెడ్డి, శంరాజు, వనం రమేష్, ఆనంద్‌గౌడ్, యశ్వంత్, భిక్షపతి, రాంచందర్, జైకుమార్, న్యాయవాదులు భాస్కర్‌గౌడ్, తిరుపతిగుప్తా, జ్యోతి, సరోజ, రత్నప్రభ, భాస్కరచారి, నరేష్, రేఖ, గణేష్‌నేత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌పై ఉన్నతాధికారులతో మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి

నాంపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త : జాతీయ న్యాయసేవాధికార సంస్థ న్యూఢిల్లీ వారి ఆదేశాలమేరకు మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ హైదరాబాద్ సెప్టెంబరు 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై హైదరాబాద్ పరిధికి సంబంధించిన బ్యాంకు అధికారులు, స్టాండింగ్ కౌన్సిల్స్, బ్యాంకుల ప్రతినిధులతో మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి-కమ్-ఛైర్‌పర్సన్ ప్రేమవతి సూచనల మేరకు మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైశ్వాల్ శనివారం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. లోక్ అదాలత్‌లో అధికసంఖ్యలో చెక్‌బౌన్స్ కేసులు, చెల్లింపు సెటిల్మెంట్ కేసులు పరిష్కారంపై చర్చించారు. ఈ సందర్భంగా మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి, ఛైర్‌పర్సన్ ప్రేమవతి మాట్లాడుతూ రాబోయే జాతీయ లోక్‌అదాలత్‌లో అధికసంఖ్యలో ఎన్ఐ యాక్ట్ కేసులు, పాస్‌యాక్ట్ కేసులు పూర్తయ్యేలా చూడాలని బ్యాంకు వారు వారి కోర్టుపరిధిలోనున్న కేసులను వీలైనన్ని రాజీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, పార్టీలకు లోక్‌అదాలత్ గురించి వివరించి కేసు రాజీ అవ్వడంవల్ల కలిగే ప్రయోజనాలను తెలుపాలని సూచించారు. ఈ సమావేశంలో 2వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి భూపతి, క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, సికిందరాబాద్ కోర్టు కాంప్లెక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, బ్యాంకు కోఆర్డినేటర్లు, కౌన్సిల్స్, మేనేజర్లు, లీడ్‌బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.




**ఆగస్టు 15 కోసం త్రివర్ణ రంగులతో ముస్తాబైన చార్మినార్**

## ఆర్టీసి ఉద్యోగుల బిల్లును ఆమోదం తెలుపాలని ఉద్యోగుల నిరసన



**కంటోన్మెంట్ డిపో వద్ద ఆందోళన చేస్తున్న ఆర్టీసి ఉద్యోగులు**

కంటోన్మెంట్, ఆగస్టు 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలుపడంలో జాప్యం చేస్తున్నందుకు నిరసనగా శనివారం ఉదయం గ్రేటర్ హైదరాబాద్‌లోని 23 డిపోలలోని ఆర్టీసి ఉద్యోగులు విధులు బహిష్కరించి గవర్నర్ అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ఆర్టీసి కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రభుత్వంలో విలీనం చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, రాష్ట్ర ప్రజలు, ప్రతిపక్షాలన్ని సంతోషం వ్యక్తం చేస్తుండగా గవర్నర్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. గవర్నర్‌కు వ్యతిరేకంగా ఆర్టీసి ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి 2 గంటల పాటు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్‌లోని కంటోన్మెంట్, రాణిగంజ్, కుషా యిగూడ, చెంగిచెర్ల, ఉప్పల్, హయత్‌నగర్, ఇబ్ర హింపట్నం, దిల్‌సుఖ్‌నగర్, హకీంపేట్, కూకట్‌పల్లి, మేడ్చెల్, జీడిమెట్ల, మెహిదీపట్నం, ఫరుక్‌నగర్, బండ్లగూడ, హెచ్‌సియు డిపోలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులంతా ఆర్టీసి బస్సుల్లో రాజ్‌భవన్‌కు తరలివెళ్లారు.

# అసెంబ్లీ ముట్టడికి యత్నించిన రవాణా రంగ కార్మికులు అరెస్టు

సైఫాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: దీర్ఘ కాలికంగా పెండింగ్‌లో ఉన్న రవాణా రంగ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం 'చలో అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమాన్ని చేపట్టిన కార్మికులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. తెలంగాణ రవాణా రంగ కార్మికుల ఐక్య సమితి జెఎసి ఆధ్వర్యంలో అనేక మంది కార్మికులు లిబర్టీ వద్ద నుంచి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండగా పోలీసులు అడ్డుకుని బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు కార్మికులకు మధ్య తోపులాట జరిగింది. ఎట్టకేలకు పోలీసులు కార్మికులను అరెస్టు చేసి పోలీస్ వ్యాన్‌లో ఎక్కించారు. అంతకు ముందు జెఎసి కన్వీనర్ ఎస్.దయానంద్, కో-కన్వీనర్లు బి.రామకృష్ణారెడ్డి, రుద్రాక్ష మల్లేష్ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం రవాణా రంగానికి సంబంధించి కార్మికుల సంక్షేమానికి తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి తగినన్ని నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలను పెంచాలని, పెట్రోల్, డిజీల్, గ్యాస్ ధరలను జిఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని, పెంచిన ఆర్టీవో చార్జిలు, గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించాలని కోరారు. అలాగే అక్రమంగా నడిపిస్తున్న ఓలా, ఉబర్, ర్యాపిదో లాంటి బైక్ ట్యాక్సిలను రద్దు చేయాలని, రవాణా రంగ కార్మికులపై ప్రభుత్వ వివక్ష విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు టి.రాజశేఖర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, ముక్తర్ పాషా, శివకుమార్, సి.హెచ్.ప్రేమ్‌చందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**రవాణా రంగ కార్మికులను అరెస్టు చేస్తున్న పోలీసులు**

**రాష్ట్రంలో ప్రైవేట్ వర్సివర్సిటీలను అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలం**

చిక్కడపల్లి, ఆగస్టు 5ప్రభాత వార్త: పుట్టగొడుగుల్లా పొట్టుకొస్తున్న ప్రైవేట్ విశ్వవిద్యాలయాలను అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ మేనేజ్‌మెంట్ విద్యాసంస్థల(టిపిడిపిజిఎంఎ) జేఏసీ కన్వీనర్ గౌరిసతీష్ విమర్శించారు. శనివారం ముఖ్య అతిథిగా హాజరైన గౌరిసతీష్ మాట్లాడుతూ పాస్ గ్యారెంటీ పేరుతో ఈ వర్సిటీలు ప్రజాధనాన్ని దుర్వినియోగానికి పాల్పడుతున్నాయన్నారు.

## ప్రణాళికాబద్ధంగా సమస్యలు పరిష్కారం

**ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే

అల్వాల్, ఆగస్టు 5 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను ప్రణాళి కాబద్ధంగా పరిష్కరిస్తున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని క్రిష్ణనగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ జితేందర్‌నాథ్‌తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. బాక్స్ డ్రైన్, ఎలక్ట్రికల్ పోల్స్, వీధి దీపాలు సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎల్లమ్మ గుడి అభివృద్ధికి మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ నుంచి 2లక్షలు రూపా యలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలనీ సమస్య లు అన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఇ మహేష్, జలమండలి డిజిఎం శాంభయ్య, ఎడిఇ ప్రభాకర్, ఎఇ స్వాతి బిఆర్‌ఎస్ నేతలు వెంకటేష్, గౌస్, భగీరథ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డును గ్రేటర్‌లో విలీనం చేయాలి : వికాస్ మంచ్



కంటోన్మెంట్ బోర్డును గ్రేటర్‌లో విలీనం చేయాలని సిఈఓకు వినపత్రం అందజేస్తున్న వికాస్ మంచ్ ప్రతినిధులు ఏబేలు, సంకి రవిందర్

కంటోన్మెంట్, ఆగస్టు 5 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోఉన్న కంటోన్మెంట్ బోర్డును జిహెచ్‌ఎంసిలో విలీనం చేస్తేను అభివృద్ధి జరుగుతుందని వికాస్ మంచ్ అధ్యక్షులు గడ్డం ఏబేలు,ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబులు తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు ప్రాంతం జిహెచ్‌ఎంసిలో విలీన ప్రక్రియ ముగింపు దశకు వచ్చిన సందర్భంగా మరో సారి రక్షణ శాఖ, ఎక్సిసియన్ కమిటీ దృష్టికి తెచ్చేందుకు శనివారం కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. బోర్డు పరిధిలోని నిరుపేదల గృహాల సముదా యాలన్నింటిని భూముల వర్గీకరణతో సంబంధం లేకుం డా గ్రేటర్‌లో మర్జి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వికాస్ మంచ్ ప్రతినిధులు ప్రభుగుప్త, మహ్మద్ పసీ, అంబాల శ్రీనివాస్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు చేయూత నివ్వాలి

**గొట్టిముక్కల వెంగళరావు**



విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న వెంగళరావు

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 5, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని టిపిసిసి నాయకులు, మాజీ కార్పోరేటర్ గొట్టిముక్కల వెంగళ రావు పేర్కొన్నారు. శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్‌బి కాలనీ రోడ్ నెంబర్ 2లో గల ప్రభుత్వ పాఠశాల లో కూకట్‌పల్లి ఎన్‌ఎస్‌యుఐ ప్రెసిడెంట్ గణేష్ ఆధ్యక్షతన 300మంది విద్యార్థులకు బుక్స్, షూస్‌లను గొట్టిముక్కల వెంగళరావు ముఖ్య అతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎన్‌ఎస్‌యుఐ జనరల్ సెక్రటరీ సయాద్ మిస్బా, సీనియర్ నాయకులు సునీల్ యా దవ్, జిల్లా సెక్రటరీ వంశీముదిరాజ్, సభ్యులు సాయి ప్రణతి, నిఖిల్, చందు, మణికంఠ, భారత్, ప్రభుకుమార్, కాంగ్రెస్ మహిళ నాయకులు ప్రవీణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం




గండిమైసమ్మలో పాలాభిషేకం చేస్తున్న నర్సారెడ్డి భూపతిరెడ్డి

దుండిగల్, ఆగస్టు 5 ప్రభాతవార్త : రాహుల్‌గాంధీ అనర్హత వేటుపై సుప్రీం కోర్టు స్టే ఇవ్వడాన్ని హర్షిస్తూ టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. గండిమైసమ్మలో జరిగిన కార్యక్రమంలో ఆయన పార్టీశ్రేణులతో కలిసి రాహుల్‌గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడంతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు నవీన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మల్లేష్, ఎండి.అక్బర్, పెద్దసంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎనిమిదవ తరగతి విద్యార్థినీకి లైంగిక వేధింపులు

మైలార్‌దేవ్‌పల్లి,ఆగస్టు 5 ప్రభాతవార్త : ఎనిమిదవ తరగతి చదువుచున్న ఓ విద్యార్దినీ లైంగిక వేధింపులకు గురైన సంఘటన శనివారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. అత్తాపూర్ ప్రాంతానికి చెందిన ఓ విద్యార్దినీ ఎనిమిదవ తరగతి చదువుచున్న ది. పిఇటి ఉపాధ్యాయులుగా పని చేస్తున్న విష్ణు గత కొంత కాలం నుంచి ఎనిమిదవ తరగతి విద్యార్దినీని లైంగికంగా వేధి స్తున్నాడు. మైనర్ బాలిక ఈ విషయాన్ని తన తల్లి దండ్రులకు తెలియజేసింది. విద్యార్దినీ తల్లిదండ్రులు పాఠశాల వద్దకు వచ్చి ఆందోళన చేశారు. పాఠశాలలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. విద్యార్దినీ తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## శాస్త్రీయ నృత్యాలతో కళాకారుల గురుప్రణామం



రవీంద్ర భారతి, ఆగస్టు 5 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అభినేత్రి ఆర్ట్స్ అకా డమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నృత్య కళాకారుల ముగ్ధమనోహ రమైన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో గురుప్రణా మం కావించి తమ ప్రతిభను, గురుభక్తిని చాటుకొని కార్యక్రమానికి హాజరైన కళాప్రియ జనసందోహాన్ని ఎంతగానో అలరించి మంత్రముగ్ధులను చేశారు. శిష్యులు తమకు విద్యను నేర్పిన గురువులను తగినరీతిలో గౌరవించుకొని తమ గురుభక్తిని ప్రదర్శించి వారి శుభాశీస్సులందుకోవడం రివాజు వస్తున్న భారతీయ గొప్ప సంప్రదాయాన్ని కొనిసాగిస్తూ అభినేత్రి ఆర్ట్స్ అకాడమీ ప్రఖ్యాత నాట్యగురువు ప్రమోద్ కుమార్‌రెడ్డితోపాటు నాట్యగురు వులు సుందరి రవిచంద్ర, లలితావినోద్, మాధవిశర్మ, నర్సింగ్‌రావు, అరుణజ్యోతి, శ్రీసా యి, శ్రీనివాస్‌లకు చెందిన వందమందికిపైగా చిన్నారి శిష్యబృందాలు నీలకంఠ నిరంజన, తిల్లానా, నృత్యశ్లోక, జగదానందతారక తదితర పలు అంశాలను శృతి లయబద్ధంగా అద్భుత హావభావాలను ఆంగికం, పదనర్తలతో అద్భుత ప్రదర్శనతో గురుప్రణామం గురువందనం కావించారు.

## మంజీరా పైపులైను పనులు ప్రారంభించిన కార్పొరేటర్

నిజాంపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త: నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 27వ వార్డులోని బండారీ లేఅవుట్ కాలనీ రోడ్‌నంబర్ 7లో నూతనంగా నిర్మించనున్న మంజీరా పైప్‌లైను పనులను కార్పొరేటర్ జ్యోతినర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తుర్క చెరువు సమీపంలోని అపార్ట్‌మెంట్ వాసులు నీటి సమస్యతో బాధపడుతున్నారు. రోడ్‌నంబర్ 9 నుండి నీటి సరఫరా చేస్తున్న సమస్య పరిష్కారాం కాకపోవడంతో రోడ్‌నంబర్‌లో నూతన పైపులైను నిర్మాణం చేపట్టామన్నారు. దీంతో అటువైపుగా ఉన్న అపార్ట్‌మెంట్ వాసుల నీటి సమస్యకు శాశ్వత పరిష్కారాం లభించనుంది. పనులు ప్రారంభమవడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తపరుస్తూ కార్పొరేటర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యమ్రంలో బిఎల్‌ఎస్ఎస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, కాంతారావు, రవీంద్రబాబు, నరసింహారాజు, భారతీ, రోజా, రాణి, సునీత, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి: మహాలక్ష్మీరామన్‌గౌడ్



హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్‌లోని స్ట్రీట్ నెంబర్లు 1 నుంచి 6 వరకు కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ వివిధ శాఖల అధికారులతో కలిసి శని వారం పాద యాత్ర నిర్వహిం చారు. ఈ పాదయాత్రలో స్థానిక ప్రజలు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకురాగా, మరికొన్ని సమస్యను వారు కనుగొనం జరిగింది. ఇటీవల కురిసన వర్షాల వల్ల 26 రోడ్లు దెబ్బతిన్నాయని, అలాగే కొన్ని మ్యాన్‌హోల్స్ కూడా దెబ్బతిన్నాయని, వెంటనే బాగు చేయాలని బాగుచేయాలని ఆమె అధికారులకు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పేర్రాజు, ప్రవీణ్, సబిత, తిరుపతి నాయక్, బిజెపి నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మన బస్తీ మన బడి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సౌకర్యాలు

సంజీవరెడ్డి నగర్, ఆగస్టు 5, ప్రభాతవార్త : పేద, మధ్యతరగతి విద్యార్థులు అధికంగా విద్యను అభ్యసించే ప్రభుత్వ పాఠశాలలో మన బస్తీ మన బడి కార్యక్రమం క్రింద అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం సనత్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో అక్షర అనే విద్యార్థి సేకరించిన వివిధ పుస్తకాలతో ఏర్పాటు చేసిన లైబ్రరీని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థి అక్షరను అభినందించారు. పాఠశాలలోని విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. తమ మధ్యాహ్న అటెండర్, స్వీపర్ లేరని, సిసి కెమెరాలు, డైనింగ్ హాల్‌లేవని వాటిని ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంత్రిని కోరారు. మధ్యాహ్న భోజనంలో వడ్డించే కూరలు రుచికరంగా ఉండటంలేదని విద్యార్థులు మంత్రికి ఫిర్యాదు చేశారు. సోమవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఉన్నతాధికారులతో కలిసి పాఠశాలను సందర్శించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మీబాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్2ను తక్షణమే వాయిదా వేయాలి

**బిసి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ**



రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బిసి విద్యార్థి నాయకులు

హైదరాబాద్, ఆగస్టు 5,ప్రభాతవార్త: ప్రభుత్వం తక్షణమే గ్రూప్2ను వాం యిదా వేయాలని బిసి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ అన్నారు. ఈమేరకు శనివారం విద్యానగర్ చౌరస్తాలోని ప్రధాన రోడ్డులో బిసివిద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేములరామకృష్ణ ఆధ్వర్యంలో రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గురుకుల పరీక్షలు, గ్రూప్2 ,జెవో, పాలిటెక్నిక్ లెక్చరర్స్ పరీక్షల మధ్య తగినంత వ్యవధి లేకపోవడం వల్ల అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అందుకే గ్రూప్2ను కొద్దిరోజులు వాయిదా వేయాలన్నారు. అలాగే గురుకులం పరీక్ష కేంద్రాలను ఒకటే జిల్లాలో కేటాయించాలని మూడుజిల్లాల్లో కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల పరీక్ష రాసే విద్యార్థులకు కష్టమవుతుందన్నారు. అంతేకాకుండా బిసి గురుకుల విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలంటే బిసిగురుకులాలకు ఐఎఎస్ అధికారిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థి నాయకులు వెంకట్ బలరాం, బాలస్వామి, వినోద్, సంతోష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అగ్రపీఠం వేస్తున్న సిఎం కెసిఆర్

**నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి**



ఖానాపూర్ గ్రామంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

నార్సింగి, ఆగస్టు 5 ప్రభాతవార్త : రైతుల ఋణమాఫీని ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నదాతలకు అగ్రపీఠం వేస్తున్నారని నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి పేర్కొన్నారు. శని వారం ఖానాపూర్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి బిఆర్ ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, కౌన్సిలర్ శివారెడ్డిలతో కలిసి రేఖ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెప్పింది చేతల్లో చేసి చూపించడం సీఎం కేసీఆర్‌కే చెల్లుతుందన్నారు. కరోనా మహమ్మారి కారణంగా రైతు ఋణమాఫీ కాస్త ఆలస్యమైనా, వచ్చే రెండు నెలల్లో రైతులందరి ఋణాన్ని మాఫీ చేయాలని సీఎం కేసీఆర్ అధికారులకు ఆదేశించడం గర్వంగా ఉందన్నారు. ఆది నుంచి అన్నదాతకు అగ్ర తాంబూలం వేయడం బిఆర్ఎస్ సర్కారుకే చెల్లిందన్నారు. సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించడం, రైతు బంధు, రైతు భీమా, ధాన్యం కొనడం వంటి అనేక పథకాలు సమర్థవంతంగా తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో సహకార సంఘం చైర్మన్ తోలకట్ట కృష్ణ, సీనియర్ నాయకులు గోపాల గణేష్,, విష్ణువర్ధన్‌రెడ్డి, హరిశంకర్, దశరథ్, విశ్వనాథ్, గణేష్, మల్లేష్, శ్రీకాంత్‌రెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.

## డిసిని కలిసిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, ఆగస్టు 5 ప్రభాతవార్త: అల్వాల్ సర్కిల్ డిసిగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డిని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు. డివిజన్ సమాగ్రాభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ డిసిని కోరారు. పలు సమస్యలకు సంబంధించి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ప్రజాభివృద్ధికి సంబంధించి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తానని డిసి హామీ ఇచ్చారని శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు ఉదయ్, కవిత, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి: ఎమ్మెల్యే మాధవరం



బబ్బుగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, ఆగస్టు 5, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు అన్నారు. శనివారం బబ్బుగూడ ప్రభుత్వ పాఠశాలలో సినాప్సీస్, నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా సోలార్ ప్లాంట్ డిజిటల్ ల్యాబ్ ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కృష్ణారావు పాల్గొని ఆ సంస్థ ప్రతినిధులు మండల విద్యాశాఖ అధికారి ఆం జనేయులుతో కలిసి డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో కృషిచేస్తున్నా రని నాణ్యమైన విద్యను అందివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 2022,2023 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 10కి10ఫలితాలు సాధించిన విద్యార్థులను రూ.లక్ష నగదు ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్,సిహెచ్ సత్యనారాయణ,నాగుల సత్యం, కొయ్యాడ రాజ్‌కుమార్, తిరుపతి, పిఎస్‌పి చిన్నబ్బులు, చక్రపాణి, ఉదయ్ కుమార్, సినాప్సీస్ డైరెక్టర్ కె.నరేంద్ర, నిర్మాణ ఆర్గనైజేషన్ డైరెక్టర్ మయూర్ పట్నాల్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శాంత, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ రాజశేఖర్ శర్మ, రవిందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారు..** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు అన్నారు.

## గవర్నర్ దత్తాత్రేయను కలిసిన బిజెపి నాయకులు



గవర్నర్ దత్తాత్రేయకు పూలమొక్కను అందిస్తున్న సాయినాథ్ తదితరులు

జీడిమెట్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోని భాజపాశ్రేణులు శనివారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనకు పూలమొక్కను అంద జేసి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డివి జన్ అధ్యక్షులు సాయినాథ్‌నేత, రాష్ట్ర యువమోర్చా సెక్రటరీ రేవతిరెడ్డి, జిల్లా కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి జ్ఞానిఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారం




పేట్‌బషీరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుచిత్రలో సెయింట్ ఆంథోని హైస్కూ ల్లో విద్యార్థి నాయకుల ప్రమాణస్వీకారో త్సవం ఘనంగా జరిగింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన విద్యార్థి నాయకులు గోయల్, అర్పిత తదితర విద్యార్థులు ప్రమాణ స్వీకారం చేసి మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శిం చిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అమితంగా ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫాదర్ విన్సెంట్ ఆరోక్యస్వామి, మల్లవరపు ధన్‌రాజ్, నరిశెట్టి సుందరరాజు, సరితా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



పార్టీలో నూతనంగా చేరిన యువతతో హన్మంత్‌రెడ్డి

నిజాంపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త : దుండిగల్ మున్సి పాలిటీ పరిధి మల్లంపేటకు చెందిన పలువురు యువకులు శనివారం టిపిసిసి ప్రతినిధి కొలన్ హన్మంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా యు వతకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కుత్బు ల్లాపూర్ కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశోక్, ప్రేమ్‌కు మార్, రాజు, ప్రతాప్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్



ఉషశ్రీ నియామకపత్రం అందిస్తున్న సునీతారావు, విహెచ్

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: ఖైతరాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, మాజీ ఎంపి వి.హనుమంతరావు సమక్షంలో నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఉషశ్రీ మాట్లాడుతూ తనపై నమ్మకంలో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. తమ రాజకీయ గురువు వి.హ నుమంతరావు ఆశీర్వాదంతోనే ఈపదవి లభించిందన్నారు. తన నియామకానికి సహకరించిన ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఆల్‌ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఎస్‌నీతాదిసౌజా, తెలంగాణ ఇంచార్జ్ ఫాతిమా రోస్నా, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి, ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌లతోపాటు నగర కాంగ్రెస్ పెద్దలకూ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## అంబర్‌పేట నియోజకవర్గంలో నవ భారత్ సంస్థ సేవలు గొప్పవి



శ్యాంసుందర్‌ను సత్కరిస్తున్న ఎడ్ల సుధాకర్

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు నవ భారత్ వెంచర్స్ సంస్థ చైర్మన్ దేవినేని అశోక్ ఆదేశాల మేరకు ఆ సంస్థ చీఫ్ అడ్మినిస్టేటర్ సిఎస్ ఆర్ డి.శ్యాంసుందర్ పార్టీ కార్యాలయం లో శనివారం సమావేశమైనారు. ఈ సందర్భంగా ఎడ్ల సుధాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆ సంస్థ ఆనేక సంక్షేమ, ప్రజా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు చాలా గొప్పవని కొనియాడారు. భవిష్యత్తులో చేపట్టవలసిన వివిధ పనులపై ఆయనకు సుధాకర్‌రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్‌ను ఎడ్ల సుధాకర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు నాగేష్‌గౌడ్, జెడి రాహుల్, మహేష్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

## కుడా స్టేడియం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం



చార్మినార్,ఆగష్టు 5 ప్రభాతవార్త : పాతబస్తీ కులీకు తుబ్‌షా స్టేడియం నియో దయాగ్నోస్టిక్ ఎదురుగా గుర్తు తెలియని 48 సంవత్సరాలు వయస్సు గల ఓ వ్యక్తి మృతి చెందాడు. సమాచారం అందుకున్న హుస్సేనీఆలం పోలీసులు గుర్తు తెలియని ఆ వ్యక్తి మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీలో భద్ర పరిచారు. మృతుడికి సంబంధించిన బంధువులు హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్‌కు చెందిన 8712661284 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలి. హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



**సంజీవరెడ్డి నగర్..** భిక్షాటన చేసుకునే గుర్తు తెలియని వ్యక్తి ఆనారోగ్యంతో మృతి చెందాడు. ఇన్స్‌పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత కొంత కాలంగా ఎర్రగడ్డ బస్టాండ్ దగ్గర గుర్తు తెలియని వ్యక్తి భిక్షాటన చేస్తూ అక్కడే ఏదైనా పని దొరికితే అక్కడ చేసుకుని తిని పడుకునేవాడు. ఈ నెల 3వ తేదీన సుమారు సాయంత్రం 4గంటల ప్రాంతంలో అటుగా వెళ్లే పాదాచారులు చూడగా అతను ఎటువంటి చలనం లేకుండా పడి ఉండడాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా అతని ఆరోగ్యం సరిగలేక చనిపోయి ఉండవచ్చునని అనుమానవ వ్యక్తం చేశారు. అతని దగ్గర ఒక ఆధార్‌కార్డు లభించడంతో అందులోని వివరాలను పోలీసులు వెల్లడించారు. పేరు టి.ఎస్ చక్రవర్తి, తండ్రి రాంచందర్‌రావు. మదురానగర్, యూసుఫ్‌గూడ అని, అతని వయసు సుమారు 51 సంవత్సరాలని తెలిపారు. వివరాలు ఎవరికైన తెలిస్తే ఈ క్రింద నంబర్‌లకి సమాచారం అందించాలని ఇన్స్‌పెక్టర్ బాలరాజు కోరారు. సనత్‌నగర్ ఎస్‌హెచ్ఓ ఫోన్ నంబర్ : 9490617132, ఎస్ఐపి 8712663232

## మద్యం షాపుల్లో అక్రమ గంజాయి విక్రయాలను అరికట్టాలి

**గారె వెంకటేష్ మాదిగ**

చిక్కడపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త: నగరంలో ఇబ్బడిముబ్బడిగా మద్యం షాపుల్లో అక్ర మంగా గంజాయి విక్రయాలను వెంటనే అరికట్టాలని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి (టిఎంపిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేష్ మాదిగ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని టిఎంపిఎస్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జారీ చేసిన నిబంధనలను అతిక్రమించి 18 సంవత్సరాలలోపు పిల్లలకు మద్యం అమ్ము తున్న మద్యం షాపులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. నగరంలోని ఫిలింనగర్‌లోని హైదరాబాద్ మార్ట్‌తో పాటు ఇతర మద్యం షాపుల్లో ఇదే విధంగా విక్రయాలు జరుగుతు న్నాయని, కల్తీమద్యం విక్రయించడంతో పాటు గంజాయ్‌ని అక్రమంగా సరఫరా చేస్తున్నం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి అక్రమం గా, నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలను చేస్తున్న షాపులకు లైసెన్సులు ఇవ్వవద్దని కోరారు.

## మహానాయకుల ఆశయాలను చూపించిన మార్గంలో ముందుకు వెళ్దాం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 5, ప్రభాతవార్త : మహా నాయకులు ఆశయాలను వారు చూపించిన మార్గంలో వెళుతూ ముందుకు సాగుతామని బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు తెలియజేశారు. వడ్డేపల్లి చేపట్టిన ఇంటింటికి బిజెపి భరోసా యాత్ర 45వ రోజు బాలానగర్ డివిజన్‌లోని పోలింగ్ బూత్ నంబర్ 24, 25 ఇంద్రనగర్ బస్తీలోని మహా నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వడ్డేపల్లి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నరేంద్రమోడీ 9సంవత్సరాల సేవా సుపరిపాలనలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని డివిజన్ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అర్బన్ అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి, బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు డి.శంకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, సురేందర్‌రెడ్డి, కె.రమేష్, కల్పన, మధు, లక్ష్మణ , వెంకటశేనారెడ్డి, శివరంజని, రాజేంద్రప్రసాద్ గౌడ్, అనిల్ కుమార్, నాయక్, పద్మారావు, అశోక్, ఇంద్రసే, సమంత్‌గౌడ్, నరేందర్‌గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డుకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయలేదు

**బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్**

కంటోన్మెంట్,ఆగస్టు 5 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు ప్రాంతానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేసిందో శ్వేత పత్రం విడుదల చేయాలని బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం 6వ వార్డు తాడ్‌బండ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బి.ఎన్.మాట్లాడుతూ 2019లో నగర ప్రజలకు ఉచిత మంచినీటి పథకం అమలు చేసినప్పటికి కంటోన్మెంట్ బోర్డు ప్రజలకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. గ్రేటర్‌లో అమలు చేసిన ఒక సంవత్సరం తరువాత తమ పార్టీకి చెందిన బోర్డు సభ్యుడు రామక్రిష్ణ కోర్టును ఆశ్రయిస్తేనే గత్యంతరం లేక ఉచిత మంచినీటి పథకాన్ని కంటోన్మెంట్‌లో అమలు చేశారన్నారు. దళిత బంధు అర్హులైన లబ్దిదారులకు ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కంటోన్మెంట్ బోర్డుకు రావాల్సిన టిపిటి బకాయిలను సకాలంలో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సతీష్ కుమార్,శ్రీకాంత్, అశోక్, విజయానంద్, వీరేందర్, విజయ్, కిరణ్ కుమార్, కె. మధు తదితరులు పాల్గొన్నారు.

## నార్తలాలాగూడలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

అడ్డగుట్ట, ఆగస్టు 5 ప్రభాతవార్త: ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ అనర్హత కేసులో సుప్రీం కోర్టు స్టే విధిస్తూ తీర్పునివ్వడం అభినందనీయమని టీపీసీసీ ఓబిసి ప్రధాన కార్యదర్శి ఎం. మోహన్ తెలిపారు. శనివారం అడ్డగుట్ట డివిజన్‌లోని నార్తలాలాగూడలో కాం గ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

## ప్రజల సంక్షేమం కోసం ఎన్ని నిధులైన ఖర్చు చేస్తాం : మంత్రి తలసాని


మారేడ్‌పల్లిలో 108 అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, చైర్మన్లు డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, గజ్జెల నాగేశ్, లాస్య నందిత తదితరులు

అడ్డగుట్ట, ఆగస్టు 5 ప్రభాతవార్త: ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందువల్ల ప్రజల సంక్షేమం కోసం ఎన్ని నిధులైన ప్రభుత్వం వెనుకాడబోదని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం నూతనంగా మంజూరైన 108, అమ్మవడి అంబులెన్స్ వాహనాలను మెడికల్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బేవరేజెస్ చైర్మన్ గజ్జెల నాగేశ్, మాజీ కార్పోరేటర్ లాస్య నందితలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 108, అమ్మవడి అంబులెన్స్ వాహనాలను నూతనంగా కంటోన్మెంట్ ప్రజలకు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా డిప్యూటీ వైద్య అధికారి రాజకుమారి, మాజీ కార్పోరేటర్లు లాస్య నందిత. ఆకులరూప, మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాసన్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, పాండు యాదవ్, నళిని కిరణ్, అనిత ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, నాగినేని సరిత నివేదిత,మార్కెట్ డైరెక్టర్ బత్తుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హోంమంత్రి ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా మారారు

### యుగతులసి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివకుమార్ ఆరోపణ


సమావేశంలో మాట్లాడుతున్న శివకుమార్, పూనమ్ కపూర్

హైదరాబాద్, ఆగస్టు 5,ప్రభాతవార్త : తెలంగాణ హోంశాఖ మంత్రి, ఎంఐఎంనేత ఓవైసీ చేతిలో కీలుబొమ్మగా మారారని యుగతులసి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివకుమార్ ఆరోపించారు. కొందరు మాఫియా, పోలీసులు సహకారంతో రాష్ట్రంలో గోవుల అక్రమ రవాణ సాగుతుందన్నారు. గోవధ చట్టాన్ని అమలు చేయాలని హైకోర్టు ఉత్తర్వుఉన్నప్పటికీ వాటిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈమేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధ్యాన్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. ఈనెల ఒకటోతేదీన శంషాబాద్‌లోని గోశాలపై కొందరు మాఫియా దుండగులు దాడి చేసి.. అక్కడ వాలంటీర్‌గా పనిచేస్తున్న మీనాక్షి అనే మహిళలపై దాడి చేయమే కాకుండా దుర్భాషలాడారన్నారు. గోశాల నిర్వాహకులపై దాడి చేసి 23 గోవులను బలవంతంగా తీసుకెళ్లారన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు త్వరలోనే న్యాస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధ్యాన్‌ఫౌండేషన్ వాలెంటర్లు సుప్రియా విజయగిరి, లౌకా ఫౌండేష్ చైర్మన్ జామత్‌పటేల్ పాల్గొన్నారు.

## భగవత్‌తత్వాన్ని బోధించేలా మధుపురాం జీవనయానం

### తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి


పుస్తకావిష్కరణ కావిస్తున్న రమణాచారి, వెంకటరమణలు

నాంపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త : శ్రీరాం, జయరాంలా మధుపురాం అనే పేరుతో శ్రీరాముని పదంలో ఉండే మాధుర్యం పేరుతో రాముడుకి ముదుపుకట్టినట్లున్న ఈ పుస్తకం భగవత్‌తత్వాన్ని బోధించేలా ఉందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. రచయిత మదుపు రామచందర్‌రావు ఆంధ్రా బ్యాంక్ విశ్రాంత అధికారిగా సాగించిన జీవితాన్ని, అనుభవాలను, చేసిన సామాజిక, ఆధ్యాత్మిక సేవలను రంగరించి పాఠకులకు మార్గదర్శకతంగా ఉండేటట్టు 370 పేజీలతో ఈ పుస్తకాన్ని అందించడం అభినందనీయమని కొనియాడారు. బాలసాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో పి.రామకృష్ణ, ఎం.ఫణీంద్ర, అపర్ణల నిర్వహణలో రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలోని శనివారం ఉదయం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు చొక్కాపు వెంకటరమణ, డా. దాసరి వెంకటరమణ తదితరులతో కలిసి మదుపు రామచందర్‌రావు రచించిన మదుపురాం జీవనయానం పుస్తకాన్ని ఆవిష్కరించి రచయితను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

## నేత్రపర్వం రమణీయం భరతనాట్య ఆరంగేట్రం



రవీంద్రభారతి, ఆగస్టు 5 ప్రభాతవార్త : శృతిలయ కేంద్ర నటరాజాలయ ఆధ్వర్యంలో ప్రఖ్యాత నాట్యగురువులు డా. రాజేశ్వరి సాయినాథ్, డా. వైష్ణవి సాయినాథ్‌ల శిష్యురాలు నారాయని గాయత్రి 6వ ఏటనే భారతీయ శాస్త్రీయ నృత్యాలపట్ల అభిరుచి, ఆసక్తితో ప్రఖ్యాత నాట్యగురువులు డా. రాజేశ్వరి సాయినాథ్, వైష్ణవి సాయినాథ్‌ల వద్ద భరతనాట్య శిక్షణను ప్రారంభించి, సంపూర్ణ శిక్షణతో నేడు భరతనాట్య ఆరంగేట్రం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఆహూతులైన అశేష కళాప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు, ప్రముఖ అతిథులు, నాట్యగురువులు తదితరుల సమక్షంలో రమణీయం, నేత్రపర్వంగా జరిగింది. గాయత్రి తన భరతనాట్య ఆరంగేట్రంను ముందుగా పుష్పాంజలి, అలరిప్పు అంశాలతో కన్నులపండువగా ప్రారంభించి కీరవాణి రాగం ఆదితాళంలో దేవిస్తుతి; నటైరాగం ఆదితాళంలో త్యాగరాజ పంచరత్న కృతి; అన్నమాచార్య కీర్తన; తిల్లానా; రేవతిరాగం ఆదితాళంలో శివస్తుతి; చివరిగా మంగళం అంశంతో అద్భుత హావభావాలను, ముఖకవళికలతో శృతి లయబద్ధంగా నర్తించి అందరి హర్షధ్వానాల మధ్య అభినందనలు, శుభాశీస్సులు పొందింది.

## హిందు ధర్మ రక్షణ కోసం తెలంగాణ భజరంగ్ సేనా నిరంతరం కృషి


నియాకమ పత్రాల పంపిణీ

అప్జల్‌గంజ్, ఆగస్టు 5 ప్రభాతవార్త: హిందు ధర్మ రక్షణ కోసం తెలంగాణ భజరంగ్ సేనా నిరంతరం కృషి చేస్తోం దని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావు గుప్త అన్నారు. హిందూ ధర్మం కోసం భజరంగ్ సేనా లో పని చేస్తున్న ప్రతినిధుల ను వివిధ హోదాల్లో నియమించి కాచిగూడ లోని భజరంగ్ సేన కార్యాలయంలో ఆయన వారికి నియామక పత్రాలను అందచేశారు. తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎన్ఎస్ అజయ్‌నాయుడు, మహంకాళి జిల్లా అధ్యక్షుడిగా సతీష్‌రాజ్,ప్రధాన కార్యదర్శిగా కె.వి.జగదీష్‌గౌడ్,మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా కె.సునీల్‌చారి, హిమాయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడిగా అభినయ్ తివారి,గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షుడిగా వినిత్‌యాదవ్‌లను నియమించారు.వారికి నియామక పత్రాలను అందచేశారు. ఈ కార్యక్ర మంలో శ్రీనివాస్‌గుప్త,నందకిషోర్ అగర్వాల్,సూర్యశుక్లా,ఠాకూర్ వికాష్‌సింగ్,మనోజ్, ప్రవీణ్‌యాదవ్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయండి : కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 5, ప్రభాతవార్త : ఆల్విన్‌కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. డివిజన్ ఎల్లమ్మబండ పరిధి లోని రాజీవ్‌గాంధీ నగర్‌లో ఏడు లక్షల రూపాలయ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సీసీ రోడ్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కాశినాథ్‌యాదవ్, ప్రధానకార్యదర్శి గుడ శ్రీనివాస్, జాన్, వాసుదేవరావు, ఇంతియాజ్, వెంకటేష్, మహేష్, అరవింద్, మురళి, ఏఈ శ్రావణి, వర్క్ఇన్స్‌పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కాలర్ షిఫ్‌లు పంపిణీ


నార్‌నౌల్ అగర్వాల్ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్ షిఫ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

చార్మినార్, ఆగస్టు 5 ప్రభాతవార్త : ఆర్థికంగా వెనుక బడిన విద్యార్థులకు నార్‌నౌల్ అగర్వాల్ సమితి హైదరాబాద్-సికింద్రాబాద్ ఆధ్వర్యంలో శనివారం స్కాలర్ షిఫ్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగవత్ వక్త ఆచార్య సుమిత్ కృష్ణజీ మహారాజ్, నార్‌నౌల్ అగర్వాల్ సమితి అధ్యక్షులు ఫంకజ్ కుమార్ అగర్వాల్,రవీంద్ర కుమార్ అగర్వాల్, డాక్టర్.సరిత అగర్వాల్, అనూప్ అగర్వాల్ పాల్గొన్నారు.

## సంబురాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



బేగంబజార్, ఆగస్టు 5ప్రభాతవార్త: రాబోయే ఎన్నికల్లో గోషామహల్ నియోజక వర్గంపై గులాబి జెండాను ఎగుర వేస్తామని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. రైతు రుణ మాఫీ,ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనంపై బిఆర్ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమనేత,బిఆర్ఎస్ నాయకులు ఆర్వీ మహేందర్ కుమార్,మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్ గుప్త, బిఆర్ఎస్ నాయకులు మునుకుంట్ల ఆనంద్ కుమార్‌గౌడ్, ఆల పురుషోత్తం, శంకర్‌లాల్‌యాదవ్, శాంతి దేవి, గడ్డం యాదగిరి, వినోద్‌యాదవ్, రమేష్‌గుప్త,జై.శంకర్, సురేష్,పి.మాణిక్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జీవన సాఫల్య పురస్కారం అందుకున్న డా.వజ్జల ప్రతాప్‌కుమార్


డా.ప్రతాప్ కుమార్‌ను అవార్డుతో సత్కరిస్తున్న డా.చింతపట్ల వెంకటాచారి తదితరులు

తార్నాక, ఆగస్టు 5 ప్రభాతవార్త: వివిద సామాజిక సేవలం దిస్తూ తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్న సామాజిక వేత్త, జెవి బిల్డర్స్ అండ్ ఇన్‌ఫ్రా పీఠ ర్ఓ డా. వజ్జల ప్రతావ్ కుమార్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. ఆయనకు జీవన సాఫల్యపురస్కారం వరించింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ 10వార్శికోత్సవం, డా.సి.నారాయణ రెడ్డి 92వ జయంతిని పురస్కరించుకొని నగరంలోని సమత గోపాల నిలయంలో జరిగిన వేడుకల్లో డా.వజ్జల ప్రతాప్ కుమార్‌కు నిర్వాహకులు ఈ పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వజ్జల ప్రతాప్‌మార్ మాట్లాడుతూ ఈ పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన సేవలను గుర్తించిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.చింతపట్ల వెంకటాచారికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ పురస్కారంతో తనకు మరింత భాద్యత పెరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులు గురుస్వామి, గండ్ల గణేష్, లీగల్ సలహాదారులు నాగులూరి కృష్ణ కుమార్ గౌడ్, నాయకులు యశస్వి, ఎంజపల్లి శ్రీనివాస్, లయన్ సంగిశెట్టి సత్యనారాయణ, సమత గోపాల కళానిలయం వ్యవస్థాపకులు గోపాల్ యాదవ్, నవీన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కెసిఆర్, మంత్రి కెటిఆర్ కటౌట్లకు పాలాభిషేకం

గోషామహల్, ఆగస్టు 5 ప్రభాతవార్త: ప్రభుత్వంలో ఆర్‌టిసి,విలీనం,రైతు రుణమాఫీ,మెట్రో విస్తరణ అనాథల సంక్షేమ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న చారిత్రాత్మకమై నిర్ణయంపై గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్‌గుప్త ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కెటిఆర్ కటౌట్లకు పాలాబిషేకం నిర్వహించారు. శనివారం ముస్లీం జంగ్ పూల్ చౌరస్తాలో ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కెటిఆర్‌ల 50 పీట్ల భారీ కటౌట్ ఏర్పాటు చేసి మాజీశాసనసభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్,మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్త,బిఆర్ఎస్ నాయకులు ఆర్వీమహేందర్‌కుమార్,మునుకుంట్ల ఆనంద్‌కుమార్‌గౌడ్, శాంతిదేవి,ఆలపురుషోత్తం, వినోద్‌యాదవ్, మీసాల క్రాంతి వివిధ డివిజన్ల నుంచి బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తరలివచ్చి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఈ నెల 8,9 తేదీలల్లో పార్లమెంట్ ముట్టడి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు


మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం నేతలు

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: దేశ జనాభాలో 54 శాతం ఉన్న బీసీల పట్ల కేంద్రం చిన్నచూపు చూస్తుందని, రానున్న ఎన్నికల్లో ప్రదాని మోది ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించకోక తప్పదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం హెచ్చరించారు. శనివారం కాచిగూడలోని బీసీ కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుజ్జ సత్యం హాజరై మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు వచ్చే ఎన్నికల్లో 50 శాతం టికెట్లు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి నంరేంద్ర మోది పాలనలో భారతదేశం తిరోగమన దిశలో పయనిస్తుందన్నారు. బీసీలందరు ఒకేతాటిపై ఉంటూ తిరుగుబాటు చేస్తే బీసీల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆద్వర్యంలో ఈ నెల 8,9 తేదిలల్లో తెలంగాణ, మహారాష్ట్ర, కర్నాటక, ఒరిస్సా, ఏపీ,చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి వేలాది మంది బీసీ నాయకులతో ఛలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టనుమన్నారు. సురేష్, కిరణ్, పండరినాథ్, జయరాజ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిసిన పాతబస్తీ వ్యాపారులు

చార్మినార్,ఆగస్టు 5 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీకి శనివారం రాత్రి విచ్చేసిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డిని చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం కమిటి ప్రతినిధులు,చార్‌కమాన్ షరాఫీ అసోసియేషన్ సభ్యులు కలిశారు. కేంద్రమంత్రికి వ్యాపారులు పరమ శివుని విగ్రహాన్ని బహుకరించారు. వ్యాపారులు అజయ్ కుమార్ అగర్వాల్,విజయ్‌కుమార్ అగర్వాల్‌పాల్గొన్నారు.


కేంద్ర మంత్రి కి మెమొం టోను బవాక రిస్తున్న పాతబస్తీ వ్యాపారులు

## యువకుడి అదృశ్యం



జీడిమెట్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త : కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారంలోని రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన ధన్‌రాజ్‌చౌహాన్ చిన్న కుమారుడు సంతోష్‌చౌహాన్(23) కారు డ్రైవర్‌గా పనిచేస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఈక్రమంలో జులై 23న శ్రీశైలం వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్ళాడు. అదే రోజు రాత్రి 9గంల సమయంలో ధన్‌రాజ్‌చౌహాన్ తన కుమారుడికి ఫోన్ చేయగా స్విచ్చ్‌డ్ ఆఫ్ రావడంతో పనుల ముగించుకొని వస్తాడని అనుకున్నారు. రెండు రోజులు గడిచిన ఇంటికి రాకపోగా ఫోన్ సైతం అందుబాటులో లేకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు బంధువులు, మిత్రులు, తెలిసిన చోట్ల ఆరా తీసిన ఫలితం లేకపోయింది. దీంతో శనివారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త : విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంలో భాగంగా ఎలీప్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో అదివారం(06-08-2023) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

## హరితహారంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి

### బండ్లగూడ మేయర్ మహేందర్‌గౌడ్


బండ్లగూడలో హరితహారంలో భాగంగా ప్రజలకు మొక్కలు పంపిణీ చేస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, ఆగస్టు 5 ప్రభాతవార్త : సీఎం కేసీఆర్ కలలుగంటున్న హరిత తెలంగాణను సాధించుకునేందుకు ప్రజలంతా స్వచ్ఛందంగా మొక్కలు నాటాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం హరితహారంలో భాగంగా బండ్లగూడ కార్పోరేషన్‌లో ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎక్కడ అడువులు అధికంగా ఉంటాయో అక్కడే వర్షాలు అధికంగా కురుస్తాయన్నారు. వాతావరణంలోకి వాహనాలు, ఇతర ప్రాణులన్నీ విడుదల చేసే చెడు వాయువులను చెట్లు పీల్చుకొని మనకు ప్రాణ వాయువును అందిస్తాయన్నారు. పెరుగుతున్న నగరీకరణ పేరుతో అడవులు, వందల ఏళ్లనాటి చెట్లను నరికి వేస్తున్నామని, అదే స్థానంలో కొత్త చెట్లను నాటలేకపోవడం వలన ప్రకృతి లయ తప్పుతుందన్నారు. అనావృష్టి, అతివృష్టిలకు అడవుల శాతం తగ్గిపోవడమేనని తెలిపారు. ప్రజలంతా తమ ఇళ్ల ముందు పూలు, పళ్ల చెట్లను నాటుకోవాలని, వాటికి తమ బిడ్డల పేర్లు పెట్టుకొని పెంచుకోవాలన్నారు. నాలుగేళ్ల మొక్కలను మనం సంరక్షిస్తే అవి మనకు జీవితాంతం ప్రాణవాయువును ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ రాము పాల్గొన్నారు. అలాగే ఔటర్‌రింగ్ రోడ్డు సర్వీసు రోడ్డు నుంచి కిస్మత్‌పూర్ జంఒన్ ప్రధాన రహదారి బిటి రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.


**PUBLIC NOTICE**

The General Public hereby informed that my Client have entered into an agreement of sale and agreed to purchase the House bearing GHMC No.3-6-220, admeasuring 678 Sq.Yds situated at street No.16, Himayathnagar, Hyderabad, from its owner **Sri. Kuchikulla Hanmanth Reddy** S/o Kuchikulla Ramachandra Reddy, who is presently residing the above said property and my clients have paid substantial sale consideration amount to the said owner.

If anybody has got any kind of right, title, claim or interest over the above said property or any objection against the sale transaction, he/she/they may lodge their claim or objections in writing along with supporting documents to the undersigned within 5 (five days) from the date of publication of this Notice, if no objections are received within the stipulated time of five days, my clients shall proceed with the sale transaction conclude it and get a Registered sale deed execute her favour or nominees for the above said property and no claims or objections be entertained thereafter.

**Sd/- M.MEHBOOB ALI**
**Advocate**
For Aequitasjuris Law Firm
#: 6-3-596/50, Venkataramana Colony, Khairatabad, Hyderabad-500 004.
**(M) : 9700433363**



తెలంగాణ ప్రభుత్వం
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
EE, సర్కిల్-30, బేగంపేట, సికింద్రాబాద్ జోన్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నం.20/EE-30/SDZ/GHMC/2023-24, తేది: 05.08.2023 ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై ప్రచురించబడినది. https://tender.eprocurement.gov.in కు లాగిన్ అయి వివరాలు చూడవచ్చును. టెండర్ వివరాలు ఈ క్రింది విధంగా: నిట్ నం: పైన పేర్కొన్నది. పని పేరు: CC/VDCC రోడ్-II పనులు, కమ్యూనిటీ హాల్ పని-1 పని, బుద్ధభవన్ భవనానికి RCC పైకప్పు స్లాబ్‌కు ఇంకటానికి వీలులేని కోట్ ఏర్పాటు చేయడం మరియు ఇతర మైనర్ మరమ్మతులు-1 పని. అదే భవనానికి తూము లైన్ మరమ్మతులు, అన్ని అంతస్తుల్లో టాయిలెట్లు మరమ్మతులు మరియు వాటర్ ట్రీట్‌మెంట్‌కు బిట్యూమెన్ మెంబ్రేన్ మార్పు ఏర్పాటు చేయుట, ప్రవాహ తూముల లోపలి గోడలకు వాటర్ ప్రూఫ్ పెయింట్ మరియు ఇతర మైనర్ మరమ్మతులు-1 పని, అంచనా మొత్తం లక్షలలో: 291.00, బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ, సమయం/బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం: 09.08.2023 మ.2.00 గం, 19.08.2023 మ.2.00 గం. సంబంధిత అధికారి పేరు, చిరునామా, సెల్ నం: EE, సర్కిల్30, GHMC, సికింద్రాబాద్, సెల్ నం: 9849906750. అధికారి పేరు, శ్రీ సుదర్శన్. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.No.5067-PP/CL/Advt/1/2023-24, తేది: 05.08.2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట



**PUBLIC NOTICE**

**TO WHOM SOEVER IT MY CONCERN**

The General Public are hereby informed that my client **Smt. KONTHAM MANAMMA MANGA** W/o KONTHAM BUCHI REDDY R/o H.No. 8-6-330/1, Plot No.39, Road No.3, Sri Srinivasapuram Colony, Near Government Hospital, Vanasthalipuram, R.R. District, and that her name in Aadhar Card No.6318 4969 4771 recorded as KONTHAM MANGAMMA MANGA, in Pan Card bearing No. APMPK3260B also mentioned as KONTHAM MANGAMMA MANGA. But in her Passport bearing No. J5061490 recorded as KONTHAM MANGAMMA. These all names are one and the same and belongs to my client only.
Hence this notice of intimation to all concerned regarding the names of my client.

**Sd/- K.V. KONDAL RAO**
**Advocate**
Plot No.125, Road No.13, Alakapuri Colony, Main Road, SRK Puram, Hyderabad.
**Cell No.8374232138.**



**PUBLICE NOTICE**

The Public in general are here by informed that my client have entered into an Agreement of Sale with **Sri RAMDEV BHUTADA S/o Late RAMNIVAS BHUTADA,** R/o. H.No.15-8-499, Feelkhana, Hyderabad intending to purchase his owned and possessed all that house property bearing Municipal No.15-8-499, 15-8-499/B/1, 15-8-499/C & 15-8-499/D with existing structure consisting of G+2 Upper Floors with total plinth area of 2100-00 Sq.feets on the land area admeasuring 66.00 Sq. Yards situated at Old Feelkhana, Hyderabad, T.S. and bounded by: North: By 30 feet wide Road. South: By Portion of H.No.15-8-499, 15-8-499/B & 15-8-499/A belonging to Shyam Sunder Bhutada. East: By Neighbours Property. West: By 25 feet wide Road. And also paid substantial amount to him as part sale consideration amount in pursuance of agreement of sale executed in between them. If any person or persons are having any claim, right, interest,title and objections in any manner whatsoever in the above said property, may contact the undersigned along with written objections together with title deeds and all link and relevant documents within (Seven Days) from the Date of Publication of this Notice, failing which the sale transaction will be completed as per schedule and there after no objection claim will be entertained in any manner what so ever.

**Sd/- RAHUL KUMAR JAIN, B.A.L.L.B.**
Advocate/Hyderabad.
Office at 5-3-672, SLN Complex, Flat 108, 1st floor, Osman Gunj, Shanker Bagh, Hyderabad-12,
**Cell No.9700688087.**



లైన్స్‌క్లబ్ బెస్ట్‌జోన్ చైర్‌పర్సన్‌గా రోనంకి జగన్నాథంకు అవార్డు అందజేస్తున్న లైన్స్ గవర్నర్ జూలూరి రఘు

## బెస్ట్ జోన్ చైర్ పర్సన్‌గా రోనంకి జగన్నాథంకు అవార్డు

యూసుఫ్‌గూడ, ఆగస్టు 5, ప్రభాతవార్త : లైన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320ఎ 2022,2023 సంవత్సరానికి గాను బెస్ట్ జోన్ చైర్ పర్సన్‌గా రోనంకి జగన్నాథంకు అవార్డు అందుకున్నారు. ట్రాఫిక్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో లైన్ గవర్నర్ జూలురు రఘు వివేకానందనగర్ కాలనీకి చెందిన రోనంకి జగన్నాధంకు అవార్డును అందజేశారు. ఈకార్యక్రమంలో లైన్స్‌క్లబ్ బంజారహిల్స్ అధ్యక్షులు కెల్ల వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

General Public hereby informed that my Client **Mr.KOMARAVOLU PRABHAKAR RAO,** S/o. **LATE SATYANARAYANA,** Aged about: 71 years, R/o. H.No.11-13-240, Road No:5, Alkapuri, Near Dilshuknagar, Hyderabad, Telangana State, Lost the Original Registered Sale Deed Document No: 1053/08, Dated: 20.02. 2008, Registered at Sub-Registrar Office at Medchal on 27th July 2023 while coming from Lakshmi Xerox Centre, Chintal to Shapur Nagar. Founder may be returned to my Office Address furnished below.

**Sd/-Y.KRISHNA MOHAN RAO**
Advocate
H.No.8-149/9, Prasoona Nagar Colony, HMT Road, Chintal, Hyderabad-500 054.
**Cell No:9848092488**



**PUBLIC NOTICE**

**To Whom it my Concerned** It is hereby informed that original passports belongs to our client Mrs. **MATURI BALA NAGA MANI,** W/o. Parakoti Suresh Kumar-Passport No.**J4240837**, issue at USA on 14.12.2010 has been lost during shifting of their house within the local limits of Sainikpuri, Secunderabad. General Public hereby cautioned not deal or carry out any transaction on the basis of said missing documents. If any person does so, will be doing at their own risk and that our client will not be liable for the consequences arising thereof. If found kindly contact under signed.

**Sd/- BHASKAR MUTHYALA**
Advocate
M/s.Adsum Law Firm LLP
#104, 1st Floor, Priyanka Residency, Kapra, Sainikpuri, Secunderabad- 500 094
**(M) 8978681100.**



**IN THE COURT OF THE HON'BLE XIV ADDLE. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**
**G.W.O.P.NO. 19 OF 2023**

Between:
**Smt. Devaraju Archana** ...**Petitioner**
**AND**
The All Concerned ...**Respondents**

To
All Concerned
Please take notice that the above named petitioner has filed the above suit seeking permission from the Hon'ble Chief Judge to alienate and execute instrument in transferring her property including share of her minor children namely 1) Eelapanti Saanvitha and 2) Eelapanti Krishank Raju.
If any person (s) have any interest in the above matter and having any kind of objection in issuance of legal heir certificate may filed their objections before the above court on 21.08.2023 at 10.30 AM in person or through an advocate, if no objection is received by the court the matter will be decided as exparte.

**// By order of the court //**
**IYELAIAH. BADAM**
Advocate
Office at 3-2-53, Hyderguda, Attapur, Hyderabad-048.
**Cell : 9963584233**



**IN THE COURT OF THE HON'BLE XIV ADDLE. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**
**G.W.O.P.NO. 20 OF 2023**

Between:
**Smt. Devaraju Archana** ...**Petitioner**
**AND**
The All Concerned ...**Respondents**

To
All Concerned
Please take notice that the above named petitioner has filed the above suit to appoint the petitioner as guardian of **Eelapanti Likhitha** and thereby seeking permission from the Hon'ble Chief Judge to alienate and execute instrument in transferring her property including share of her mentally-ill/lunatic daughter **i.e., Eelapanti Likhitha.**
If any person (s) have any interest in the above matter and having any kind of objection in issuance of legal heir certificate may filed their objections before the above court on 21.08.2023 at 10.30 AM in person or through an advocate, if no objection is received by the court the matter will be decided as exparte.

**// By order of the court //**
**IYELAIAH. BADAM**
Advocate
Office at 3-2-53, Hyderguda, Attapur, Hyderabad-048.
**Cell : 9963584233**





## మా ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని మంత్రికి మున్సిపల్ ఉద్యోగుల వినతి



మంత్రికి వినతి పత్రం ఇస్తున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల సిబ్బంది

**సరూర్‌నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్లు, జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీల్లో కొన్ని దశాబ్దాలుగా పని చేస్తున్న తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని శనివారం బిల్ కలెక్టర్లతోపాటు వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు మీర్‌పేట్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి వద్దకు వెళ్ళి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అంజయ్య సిఎంగా ఉన్నప్పుడు పంచాయతీ ఉద్యోగులను క్రమబద్ధీకరించారని, ఆ తర్వాత ఎన్ని ప్రభుత్వాలు మారినా ఉద్యోగులను క్రమబద్ధీకరించలేదన్నారు. చాలీ చాలని వేతనాలతో ఇబ్బందికర జీవితం గడుపుతున్నామనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమ కష్టాలను అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరణ జరిగే విధంగా చూడాలని వారు కోరారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసిల అందజేత

**సరూర్‌నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** పేదల పాలిట అభయ హస్తం సిఎం సహాయనిధి అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడకు చెందిన పేద రోగులు ఫాతిమా, ఎన్.శశికాంత్, ఎం.వేణుగోపాల్‌రెడ్డిల వైద్య చికిత్సల కోసం ఒక్కొక్కరికి రూ.2.50 లక్షల చొప్పున మంజూరు చేయించిన మొత్తం రూ.7.50 లక్షలకు సంబంధించిన సిఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసిలను శనివారం ఆమె అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద రోగులను సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నామని తెలిపారు. కాగా మంత్రి చేతుల మీదుగా ఎల్‌ఓసి తీసుకున్న వారు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, యువ నాయకుడు కొంతం రోహిత్‌రెడ్డి, మహిళా నాయకురాళ్లు జ్యోతి, గీత తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి రాఘవేందర్‌రెడ్డి యత్నం.. అరెస్టు

**సరూర్‌నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్ అల్మాస్‌గూడలో గ్రీన్‌జోన్ ఎత్తివేయకపోవడాన్ని నిరసిస్తూ శనివారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు నాయకులతో కలిసి ముట్టడికి దూసుకెళ్తున్న రాఘవేందర్‌రెడ్డిని అక్కడి పోలీసు బలగాలు అదుపులోకి తీసుకొని ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించాయి. అరెస్టు అయిన వారిలో రాఘవేందర్‌రెడ్డితో పాటు ప్రతాప్‌రెడ్డి, ఎండి చోటు, ఓంకార్, సురేష్, గుర్రం రాఘవేందర్‌రెడ్డి, వినోద్ నాయక్ తదితరులు ఉన్నారు.

## యువజన కాంగ్రెస్ నేతల హౌస్ అరెస్ట్

**ఎల్.బి.నగర్, అగస్టు 5 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని హస్తగతం చేసుకొని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు అసెంబ్లీ ముట్టడిలో పాల్గొనేందుకు సిద్ధం కాగా చైతన్యపురి పోలీసులు వారిని అరెస్టు చేశారు. చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌లో ఉన్న నాయకులను దేప భాస్కర్‌రెడ్డి కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సంద్భంగా దేప మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్‌నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, నల్లెంకి ధనరాజ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ వైస్‌ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్‌ముదిరాజ్, పగడాల శ్రీశైలం, కళ్యాణ్‌యాదవ్, విప్లవరెడ్డి, శ్రీధర్, దల్లి, సంతోష్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కాపుల అభ్యున్నతికి కేసీఆర్ కృషి: విజయరంగ



చంద్రశేఖర్‌రావుని సన్మానించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న విజయరంగ

**ఎల్.బి.నగర్, అగస్టు 5 ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ కాపుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఎల్బీనగర్ నియోజకవర్గం కాపు సేవ సంక్షేమ కన్వీనర్ డాక్టర్ బి.విజయరంగా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్‌రావు గృహంలో శనివారం ఎల్బీనగర్ కాపు సంక్షేమ సేన కన్వీనర్ డాక్టర్ బి.విజయరంగ, కర్ణ శ్రీనివాసరావు, ఇందిరా ప్రియదర్శిని, న్యూమారుతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నోముల కృష్ణమూర్తి, జెన్‌కుమార్ పలువురు కాపునాయకులు ఆయనను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో నివసిస్తున్న విశ్వ, కాపు, బలిజ, ఒంటరి, తూర్పు కాపు తెలగ వారికి హైటెక్ సిటీవద్ద 6.75ఎకరాల స్థలాన్ని కేటాయించడానికి చంద్రశేఖరరావు ఎంతో కృషి చేశారని తెలిపారు.

## సుభాష్ చందర్జీ ఇంటికి హర్యానా గవర్నర్ దత్తాత్రేయ

**సైదాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** సైదాబాద్‌లోని మాజీ డిప్యూటీ మేయర్, బిజెపి సీనియర్ నాయకులు సుభాష్‌చందర్జీ ఇంటికి శనివారం హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ వచ్చారు. సుభాష్ చందర్జీ కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యంతో ఆయన ఇంట్లో విందును స్వీకరించిన అనంతరం పాత మిత్రులతో కాసేపు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమానికి నాగార్జున విధ్యార్థుల వితరణ



అనాధాశ్రమానికి బియ్యం, పప్పును అందజేస్తున్న నాగార్జున విధ్యార్థులు

**సైదాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్ గాయత్రినగర్ చౌరస్తాలోని నాగార్జున ది నెక్స్ట్ జెన్ స్కూల్ విధ్యార్థులు సైదాబాద్‌లోని వైదేహి బాలికల అనాధ ఆశ్రమానికి నాలుగు క్వింటాళ్ల బియ్యం, 50 కిలోల కంది పప్పు విరాళంగా అందజేశారు. నాగార్జున విద్యాసంస్థల ఛైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పాఠశాలలో ఇటీవల నిర్వహించిన ఛారిటీ డే సందర్భంగా సేకరించిన విరాళాలకు తోడుగా యాజమాన్యం మరికొంత కలిసి ఆశ్రమానికి అందజేశారు. ఈ సందర్భంగా విఠల్‌రెడ్డి మాట్లాడుతూ విధ్యార్థుల్లో సమాజం పట్ల అవగాహన కలిగించడంతో పాటు దయాభావం. సేవా భావం పెంపొందించడానికి ఛారిటీ డే లాంటివి తోడ్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కట్టా రవీందర్‌రెడ్డి, ఇంఛార్జిలు, ఉపాధ్యాయులు, విధ్యార్థులు, ఆశ్రమం నిర్వాహకులు మురళీధరరావు, నర్సింహారావు, అంబదాస్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ మాసాబ్ చెరువు కార్యక్రమం జయప్రదం : చైర్‌పర్సన్ అనురాధ



కార్యక్రమంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ అనురాధ తదితరులు

**తుర్కయంజాల్, ఆగస్టు 5 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసబ్ చెరువు మురికికూపంగా మారుతుందని. చెరువులో విచ్చలవిడిగా వ్యర్థాలను పడవేస్తూ తటాకం ఉనికిని దెబ్బతీస్తున్నారు. వర్షాకాలంలో భారీ వర్షాలతో చెరువు నిండుకుండలా స్వచ్ఛంగా ఉన్నా.. చెరువు కట్టపై పార్కుఉండడంతో ప్రజలు ఎంతో ఆనందంగా, సంతోషంగా చెరువును చూసి ఆనందం వ్యక్తం చేస్తుంటారు. ఇదంతా ఒకవైపయితే మరోవైపు చెరువులో విచ్చలవిడిగా వ్యర్థాలను పడవేయడంతో తీవ్ర దుర్గంధం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా స్వచ్ఛ్ మాసబ్ చెరువు కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి. వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరితధనరాజ్‌గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మా మంగమ్మ శివకుమార్, కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోసికె ఐలయ్య, మున్సిపాలిటీ కమిషనర్ శ్రీకాంత్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు అధికారులతో కలసి స్వచ్ఛ్ మాసాబ్ చెరువు అనే కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాసబ్ చెరువు పరిసర ప్రాంతాన్ని శుభ్రం చేయడం, నీటిలో ఉన్న చెత్తను తీసివేయడం, కట్ట మైసమ్మ గుడి చుట్టూ పొదలను తొలగించారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేసిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం : లక్ష్మారెడ్డి



లబ్ధిదారులకు ఎల్‌ఓసి పత్రం అందజేస్తున్న బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, జూలై 5 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్ కెసిఆర్‌నగర్‌కు చెందిన కత్తె పార్వతమ్మ గర్భసంచి సంబంధిత వ్యాధితో బాధపడుతుండడంతో ఆమెకు బిఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి సిఎం సహాయనిధి కింద చేయూత అందించారు. ఈ మేరకు శనివారం బాధిత కుటుంబానికి సిఎం సహాయనిధి కింద మంజూరైన రూ.లక్షన్నర ఎల్‌ఓసి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సిఎం సహాయనిధి పథకం కింద నిరుపేదలకు చేయూత అందిస్తున్నామన్నారు. పేదల కోసం ప్రభుత్వం తగు సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జహంగీర్, నిరంజన్‌గౌడ్, వరుణ్ యాదవ్, పవన్, ఆనంద్, యూసుఫ్, సర్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సరూర్‌నగర్ రెవెన్యూ తహసిల్దార్‌గా కృష్ణయ్య

**ఎల్.బి.నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** సరూర్‌నగర్ మండల రెవెన్యూ తహసిల్దార్‌గా కృష్ణయ్య బాధ్యతలు చేపట్టారు. తలకొండపల్లి నుంచి బదిలీ అయిన కృష్ణయ్య సరూర్‌నగర్ తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఎండి జహంగీర్, నాయకులు కృష్ణ తదితరులు తహసిల్దార్ కృష్ణయ్యను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. సరూర్‌నగర్ తహసిల్దారుగా ఉన్న జయశ్రీ హైదరాబాదుకు బదిలీ అయ్యారు.

## అర్హులైన యువత ఓటరుగా నమోదు చేయించుకోవాలి: కార్పొరేటర్ అరుణ

**సైదాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ఓటు హక్కుతోనే మంచి నాయకులను ఎన్నుకునే అవకాశం ఉంటుందని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన నూతన ఓటరు నమోదు కేంద్రాన్ని సందర్శించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని అన్నారు. అర్హులైన యువత తప్పని సరిగా నూతన ఓటరుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. నచ్చిన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఓటరుగా నమోదు చేయించుకున్నప్పుడే సాధ్యమవుతుందన్న విషయాన్ని యువత గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ ఆనంద్, బిఎల్ఓ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## దళిత కుటుంబాలకు బిఎస్‌పి సంఘీభావం

**సరూర్‌నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడ సర్వే నెంబర్ 2లో గతంలో తాము సాగు చేసిన భూముల కోసం పోరాడుతున్న దళిత కుటుంబాలకు బిఎస్‌పి సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర కో-ఆర్డినేటర్ వెంకటేశ్ చౌహాన్ బడంగ్‌పేట్‌కు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుండెల ధర్మేందర్, అబేదర్, పి.లింగం, జయసింహ, నడ్డి నర్సింహ, భాగ్యరాజ్, చెరుకు శ్రీకాంత్, దొబ్బ అంజన్‌కుమార్, సురేష్, నర్సింహ, మహేశ్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని సాయినగర్ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నూతన ఓటరు నమోదు కేంద్రాన్ని ఆమె సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌రోల్‌మెంట్ ఇంఛార్జి డిఇ బన్సీలాల్, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ నర్సింగ్‌రావు, సీనియర్ ఎంటమాలజిస్ట్ శ్రీనివాస్, సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, జూలై 5 ప్రభాతవార్త :** ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి శ్రీ కృష్ణా, మెట్రో ఫీడర్స్ పరిధిలో ఆదివారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎఇ సాయి కుమార్‌రెడ్డి తెలిపారు. ఉప్పల్ లక్ష్మినారాయణకాలనీ, శ్రీశ్రీకాలనీ, ఐడిఏ ఉప్పల్ తదితర ప్రాంతాల్లో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, అదే విధంగా 11 కెవి నవభారత్ ఫీడర్ పరిధిలోని ఐడిఏ ఉప్పల్, మాడ్రన్ బేకరి తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని సూచించారు.

## దళితులకు ఇచ్చిన భూములను బిఆర్ఎస్ లాక్కుంటుంది : కాంగ్రెస్ నాయకులు



దళితులకు మద్దతు తెలుపుతున్న మేయర్ పారిజాత, నాయకులు నర్సింహారెడ్డి, అమరేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** నాటి ప్రధాని ఇందిరాగాంధీ భూమి లేని పేద బడుగు, బలహీన వర్గాల వారికి భూమిని పంపిణీ చేస్తే నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని లాక్కొంటున్నదని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని దావూద్‌ఖాన్‌గూడ సర్వే నెంబర్ 2లో మిగిలిన భూమి కోసం గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు చేస్తున్న ఆందోళనకు కాంగ్రెస్ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా మేయర్, చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, కొత్త మనోహర్‌రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పలువురు పార్టీ కార్పొరేటర్లు, నాయకులతో కూడిన కాంగ్రెస్ బృందం శనివారం దళితులు చేస్తున్న దీక్షాస్థలికి వచ్చి మద్దతు ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా దళితులు సాగు చేసిన భూములను వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఎం 3ఎకరాల భూమి దళితులకు ఇస్తామని మోసం చేస్తే ఇక్కడ దళితులకు చెందిన భూమినే లాక్కొంటున్నారని వారు విమర్శించారు. భూమి కోసం దీక్ష చేస్తున్న దళిత కుటుంబాలకు కాంగ్రెస్ అండగా ఉండి వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతుందని వారు స్పష్టం చేశారు.

## ఐఎస్ సదన్ డివిజన్‌లో బోనాల చెక్కుల పంపిణీ

**సైదాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** బోనాల పండుగ సందర్భంగా ఐఎస్ సదన్ డివిజన్‌లోని వివిధ దేవాలయాలకు ప్రభుత్వంనుంచి వచ్చిన చెక్కులను మాజీ కార్పొరేటర్ సామ స్వప్న, యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు.

## మా డివిజన్లకు నిధులు కేటాయించాలని బిజెపి కార్పొరేటర్ల వినతి

**సరూర్‌నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** బడంగ్‌పేట కార్పొరేషన్‌కు ప్రత్యేకంగా సిఎం ఇటీవల ప్రకటించిన రూ.50కోట్లనుండి తాము ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్ల అభివృద్ధికి నిధులను కేటాయించాలని బిజెపి కార్పొరేటర్ల బృందం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, గూడెపు ఇంద్రసేన, బంగారు అనితారాణి ప్రభాకర్, జెనిగె పద్మ అయిలయ్య, నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, రామిడి మాధురి వీరకర్ణారెడ్డి, రామోజీ అమితా శ్రీశైలంచారిలు పాల్గొన్నారు.

## విధ్యార్థులు క్రమశిక్షణతో కూడిన విధ్యను అభ్యసించాలి : కార్పొరేటర్ శాంతిశేఖర్



విద్యార్థికి బ్యాడ్జీ కడుతున్న బండారి లక్ష్మారెడ్డి

**నాచారం, గస్టు 5 ప్రభాతవార్త:** విధ్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, బారాస రాష్ట్ర నాయకులు, బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నాచారం కార్తికేయనగర్‌లోని ఇందిరా హైస్కూల్లో ఇన్వెస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. విధ్యార్థి నాయకత్వ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా విధ్యార్థులకు బ్యాడ్జిలను పెట్టారు. బాల్యం నుంచి విధ్యార్థులకు నాయకత్వ లక్షణాలపై స్కూల్లో శిక్షణ ఇచ్చి వారిని ప్రోత్సహించడం హర్షనీయమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విధ్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం అన్వర్, అఫ్సర్ శహనాజ్ బేగం, అయేషాతో పాటు విధ్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సత్కరించిన విద్యార్థులు

**ఎల్.బి.నగర్, అగస్టు 5 ప్రభాతవార్త:** విద్యార్థి లోకానికి అండగా ఉన్నందుకు గ్రూప్-2 విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి శుక్రవారం జరిగిన శాసన సభ సమావేశంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ద్వారా సిఎం కేసీఆర్‌ని కోరారు. గ్రూప్ 2 పరీక్ష ఆగస్టులో ఉండగా సెప్టెంబర్‌లో జూనియర్ లెక్చరర్స్, పాలిటెక్నిక్ కాలేజ్ లెక్చరర్స్ పరీక్షలు దగ్గరలో ఉన్నాయని, సిలబస్‌లు వేరువేరుగా ఉండటం వల్ల గ్రూప్ 2 పరీక్షను అక్టోబర్ మాసానికి వాయిదా వేయాలని కోరారు. ఇ నేపథ్యంలో పలువురు గ్రూప్ 2 విద్యార్థులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మా సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు అండగా నిలిచారని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు అండగా ఉండాలని కోరారు.

## మౌలాలి డివిజన్‌లో వర్షాకాల సమస్యలను పరిష్కరించాలని టిడిపి నాయకుల వినతి



సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించిన టిడిపి నాయకులు

**నేరెడ్‌మెట్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** మౌలాలి డివిజన్ పరిధిలో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం మల్కాజిగిరి టిడిపి పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ప్రత్యేక అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకారణంగా మౌలాలి డివిజన్ పరిధిలోని రోడ్లు, డ్రైనేజీలు పూర్తిగా నిండి రోడ్డుపై ఏరులై పారుతుండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా మంచినీరు పూరిగా కలుషితమై రావడం జరుగుతుందన్నారు. కలుషిత నీరు తాగడంవల్ల ప్రజలు రోగాలబారిన పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కో ఆర్డినేటర్ శంకర్ గుప్తా, బత్తిని నర్సింహ్మాగౌడ్, చింతల నరేష్, లలిత్ చౌదరి, అహ్మద్, ప్రణయ్ చంద్ర, వీరా చారి తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో కాంగ్రెస్ నేతల బస్తీ నిద్ర



చిలుకానగర్‌లో బస్తీ నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, జూలై 5 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్‌లో అభివృద్ధి శూన్యమని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం చిలుకానగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్, కుమ్మరికుంట, న్యూరాంనగర్, బొడ్రాయి తదితరప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిలుకానగర్ ఎస్సీ కమ్యూనిటిహాల్, ఆదర్శనగర్‌లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో అధ్వాన్నంగా తయారైందని, చిన్న పాటి వర్షానికే రోడ్లు అధ్వాన్నంగా మారిపోయాయని తెలిపారు. కుమ్మరికుంటలో డ్రైనేజీ సమస్య నేటికి అదే విధంగా ఉందని, ప్రజలు డెంగ్యూ, మలేరియాతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తొమ్మిదేళ్లలో ఏ ఒక్కరికి ఫించన్లు, రేషన్‌కార్డులు, డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వలేదని ఆరోపించారు. అధికారులు మొద్దు నిద్ర నటిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ హయాంలో చేసిన పనులు తప్పా చిలుకానగర్‌లో చేసిందేమి లేదన్నారు. బస్తీనిద్ర కార్యక్రమంలో సమస్యలు గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు పి.అంజయ్య, మేడల మల్లికార్జున్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, సంజయ్‌జైన్, వినోద్ ముదిరాజ్, పత్తికుమార్, అబ్దుల్ రషీద్, ఆశు, గణేష్‌నాయక్, వంజరి సంతోష్, నరసింహారెడ్డి, సుధాకర్‌శెట్టి, శ్రీనివాస్ యాదవ్, దాసరి కృష్ణ, బూర్గుల రమేష్‌గౌడ్, బొట్టు రాజేష్, రాజ్యలక్ష్మి, కాలేరు జైనవీన్, మహ్మద్ రఫీక్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో చేరడానికి ఆగస్టు 16 చివరి తేదీ

**హయత్‌నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ(బీఏ, బీకాం, బీఎస్సీ) కోర్సులలో చేరడానికి ఆగస్టు 16 చివరితేదీ అని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.జోత్స్న ప్రభ, అభ్యాసకుల సహాయ కేంద్రం కో-ఆర్డినేటర్ డా.శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కోర్సులలో చేరడానికి విద్యార్హతలు, ఫీజుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచినట్లు వివరించారు. ఇంటర్మీడియెట్, నేషనల్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్ పూర్తిచేసిన వారు, తెలంగాణ ఓపెన్ ఇంటర్ పాసైనవారు, పాలిటెక్నిక్ రెండు సంవత్సరాల ఐటీఐ కోర్సులలో 2023 వరకు పాసైన విద్యార్థులు నేరుగా డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో కోర్సులున్నాయని, పరిసర ప్రాంత విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 79974 96295, 7382929771 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## అంజయ్యకు ఉత్తమ రీజియన్ ఛైర్మన్ అవార్డు




తాళ్ల అంజయ్యకు అవార్డును అందజేస్తున్న జూలూరి రఘు

**మలక్‌పేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:** మలక్‌పేట సలీంనగర్‌కు చెందిన లయన్ తాళ్ల అంజయ్యకు ఉత్తమ రీజియన్ ఛైర్మన్ అవార్డు వరించింది. లయన్స్ ఇంటర్‌నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ డ్రీం ల్యాండ్ గార్డెన్ లో పురస్కార్ అవార్డుల కార్యక్రమంలో 2022-23 సంవత్సరంలో చేసిన సేవలను గుర్తిస్తూ అంజయ్యకు జిల్లా గవర్నర్ జూలూరి రఘుకు ఈ అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ సుమారు రూ. 50లక్షలతో సంవత్సరకాలంలో దాదాపు 350సేవాకార్యక్రమాలను అంజయ్య నిర్వహించారన్నారు. నూతనంగా చేరిన 130మందికి శిక్షణనిచ్చి సమాజసేవకు దోహదపడేలా చేసారని తెలిపారు. అనంతరం అంజయ్య మాట్లాడుతూ ఈ అవార్డు నాకు బాధ్యతను పెంచిందని సేవా కార్యక్రమాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజిడిలు హరినారాయణ, కోటేశ్వరరావు, గడ్డం మహేష్, కుమార్‌రెడ్డి, జోన్ ఛైర్మన్లు రాంరెడ్డి, కాచం సత్యనారాయణ, మురళీ మనోహర్, క్లబ్ అధ్యక్షులు బి.ఆర్.రాంరెడ్డి, సభ్యులు చెన్నకేశవరెడ్డి, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవు : కార్పొరేటర్ కళ్లెం



మ్యాన్‌హోల్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి తదితరులు

**హయత్‌నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి జీహెచ్ఎంసీ సిబ్బందిని హెచ్చరించారు. శనివారం ఆయన అధికారులతో కలిసి డివిజన్ పరిధిలోని పద్మావతికాలనీ, శుభోదయ కాలనీలలో పర్యటించి కాలనీ వాసుల సమస్యలను తెలుసుకున్నారు. పద్మావతి కాలనీ రోడ్‌నెంబరు 2లో హాస్టల్‌కు సమీపంలోని తాత్కాలిక చెత్తడంపింగ్‌యార్డు కారణంగా దుర్గంధం, దోమలెక్కువై హాస్టల్ విద్యార్థులు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని, కాలనీలోని వరదనీటి కాలువలో మురుగునీరు కలుస్తుండడంతో దుర్వాసన వస్తోందని కార్పొరేటర్‌కు ఫిర్యాదుచేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ డంపింగ్ యార్డును తరలించాలని, వరదనీటి కాలువను పరిశీలించి మురుగునీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. శుభోదయ కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై చేరి ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వివరించడంతో డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో పూడికను తొలగించి సమస్యను పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డీఈఈ దామోదర్, ఏఈ నరేంద్రతేజ, జలమండలి మేనేజరు వాహిని, కాలనీ ప్రతినిధులు అమర్‌నాథ్‌గౌడ్, రఘుపతి పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం : వినోద్‌కుమార్



బండి సంజయ్‌ను సన్మానిస్తున్న వంజరి వినోద్‌కుమార్ తదితరులు

**మలక్‌పేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:** బిజెపితోనే అభివృద్ధి సాధ్యం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వంజరి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బండి సంజయ్ నగరానికి వచ్చిన సందర్భంగా వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో మలక్‌పేటనుండి నాయకులు, కార్యకర్తలతో కలిసి తరలివెళ్లి బండి సంజయ్‌కు పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి సంజయ్‌ను బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించడం అభినందనీయమన్నారు. ప్రజల సంక్షేమంకోసం కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రధాని మోడి సారథ్యంలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.